


# బాలల హక్కులపై నిర్లక్ష్యం వద్దు!

- చట్టాలపై అవగాహనే రక్షణకు తొలి అడుగు.. చిన్నారుల భద్రత అందరి బాధ్యత

గద్వాల, ఆగస్టు 11 (వుదయం బ్యూరో)

చిన్నారుల హక్కులను కాపాడటంలో నిర్లక్ష్యానికి తావులేదని, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీ బి. శ్రీనివాసులు అన్నారు. చిన్నారులకు సురక్షితమైన, గౌరవప్రదమైన, హింస రహిత వాతావరణం కల్పించడం కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.జాతీయ న్యాయ సేవా సంస్థ అమలు చేస్తున్న చిన్నారుల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పథకాలు, బాలల హక్కులు, వివిధ చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవా సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందువాసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాగదోన, ఘట్టు మండలంలో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల హక్కులు, చట్టపరమైన రక్షణ, అత్యవసర సమయంలో అందుబాటులో ఉన్న సహాయ సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. బాలల హక్కులకు చట్టమే అండ భారత రాజ్యాంగం చిన్నారులకు కల్పించిన విద్య, సమానత్వం, రక్షణ వంటి ప్రాథమిక హక్కులను శ్రీనివాసులు వివరించారు. బాలల హక్కులకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు దేశంలో అనేక రక్షణాత్మక చట్టాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం-2012, బాల్య వివాహాల నిషేధ చట్టం-2006, బాల కార్మికుల నిషేధం మరియు నియంత్రణ చట్టం, విద్యా హక్కు చట్టం-2009, బాలల సంరక్షణ మరియు రక్షణకు సంబంధించిన బాల న్యాయ చట్టం-2015 తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలపై శారీరక, మానసిక, లైంగిక వేధింపులు, నిర్లక్ష్యం, బాల్య వివాహాలు, బాల కార్మికత్వం వంటి సమస్యలను గుర్తించిన వెంటనే స్పందించాల్సిన అవసరాన్ని వివరించారు.

**వేధింపులు ఎదురైతే మౌనం వద్దు**

సహాయం అందుబాటులోనే.. ధైర్యంగా ముందుకు చిన్నారులకు అత్యవసర సహాయం అవసరమైనప్పుడు 1098 బాలల సహాయవాణిని సంప్రదించాలని సూచించారు. ఉచిత న్యాయ సహాయం అవసరమైన వారు జాతీయ న్యాయ సేవా సంస్థ ఉచిత సహాయ నంబరు 15100ద్వారా న్యాయ సహాయం పొందవచ్చని వివరించారు. బాలల రక్షణ ఒక్క ప్రభుత్వ శాఖ బాధ్యత కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీనివాసులు పేర్కొన్నారు. బాలల భద్రతకు సామూహిక బాధ్యత చిన్నారులకు చట్టాలపై అవగాహన కల్పించడం ద్వారా తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, అన్యాయం జరిగినప్పుడు ధైర్యంగా స్పందించే సామర్థ్యం పెరుగుతుందని కార్యక్రమంలో పేర్కొన్నారు. బాలల హక్కులను తెలుసుకోవడం అవగాహన.. వాటిని పరిరక్షించడం బాధ్యత.. ఆ హక్కులకు భంగం కలిగితే స్పందించడం సామాజిక కర్తవ్యం అని స్పష్టం చేశారు.పాల్గొన్న వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందువాసి: ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. నర్సింహులు, భరోసా సభ్యురాలు శ్రీమతి స్రవంతి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రతినిధి శ్రీమతి లక్ష్మీదేవి, బాల కార్మిక నిర్మూలన ఉద్యమ ప్రతినిధి శ్రీ ఎన్. నర్సన్న, సమాచార, ప్రసార సాంకేతిక బోధకులు శ్రీ వినోద్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాగదోన, ఘట్టు మండలం: ప్రధానోపాధ్యాయులు శ్రీ రామూర్తి, భరోసా సభ్యురాలు శ్రీమతి ____, మహిళా మరిశిశు సంక్షేమ శాఖ ప్రతినిధి శ్రీమతి లక్ష్మీదేవి, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీ బి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనిఫాంలపై ఇక జాప్యం వద్దు!

- ఆగస్టు 20లోగా విద్యార్థులందరికీ అందించాలి
- రెసిడెన్షియల్ విద్యార్థులకు ఈ నెలాఖరులోగా రెండో జత
- అర్హులందరికీ చేయూత పింఛన్లు అందేలా చర్యలు
- అధికారులకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలు

గద్వాల ఆగస్టు 11 (వుదయం బ్యూరో)



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించాల్సిన ఏకరూప దుస్తుల (యూనిఫాంల) తయారీ, సరఫరాలో ఇక ఎలాంటి జాప్యానికీ తావులేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా విద్యార్థులందరికీ యూనిఫాంలు చేరేలా తయారీ ప్రక్రియను వేగవంతం చేసి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్ నుంచి సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. చేయూత పింఛన్లు, సెన్సస్, ఎస్ఐఆర్, ఏకరూప దుస్తుల తయారీ తదితర అంశాలపై పురోగతిని సమీక్షించారు. ఆగస్టు 20లోగా పంపిణీప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందించాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఒక జత దుస్తులను పంపించామని, మిగిలిన రెండో జతను ఈ నెలాఖరులోగా అందించాలని ఆదేశించారు. ఇతర అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆగస్టు 20వ తేదీలోగా యూనిఫాంలు అందేలా తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థులకు సకాలంలో దుస్తులు అందించడం అధికారుల బాధ్యతగా పేర్కొంటూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.సెన్సస్ వివరాలపై దృష్టి జనాభా గణనలో భాగంగా జిల్లా సెన్సస్ హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన సమగ్ర సమాచారాన్ని అన్ని గ్రామాల నుంచి సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లోని సదుపాయాలు, మౌలిక వసతులు, ఇతర ముఖ్యమైన వివరాలను సంబంధిత జీపీఓలు పకడ్బందీగా సేకరించి అందించాలని సూచించారు. నమోదు చేసే ప్రతి అంశంలోనూ కచ్చితత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆగస్టు 17 వరకు అవకాశం ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఇంటింటి సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేషన్ పత్రాలను పూర్తి చేసి అందజేసిన వారి వివరాలను డిజిటలైజేషన్ చేసినట్లు వెల్లడించారు.ఆగస్టు 17వ తేదీలోపు ఎవరైనా ఎన్యుమరేషన్ పత్రాలను పూర్తి చేసి అందజేస్తే, వారి వివరాలను డ్రాఫ్ట్ పబ్లికేషన్‌లో పొందుపరిచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ విషయంపై ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ చేయూతప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా క్షేత్రస్థాయి సిబ్బంది అవసరమైన సహకారం అందించాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనం చేరేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- ఉద్యోగ సంఘాల నాయకుల పిలుపు

సంగారెడ్డి, ఆగస్టు 11:వు దయం:

సంగారెడ్డి జిల్లా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం మంగళవారం సంగారెడ్డి సంఘ భవన్‌లో జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్, కార్యదర్శి జె. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాస్య నాయక్, కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్, అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేందర్ కోశాధికారి ధనరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే సంగారెడ్డి జిల్లా టీఎన్జీఓఎస్ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ, కార్యదర్శి వేల్పూరు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జావిద్ అలీ మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సమస్యలు ఇంకా పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగుల పదోన్నతులు, బదిలీలు, సర్వీస్ సంబంధిత సమస్యలు, పెండింగ్‌లో ఉన్న ఇతర అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. దాస్య నాయక్ మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఆరోగ్య భద్రత కొరకు ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ సమస్యలను సంఘం దృష్టికి తీసుకురావాలని కోరారు. అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, ప్రమోద్, యాదవ రెడ్డి, విజయ్ తదితరులు సమావేశంలో పాల్గొని నాల్గవ తరగతి ఉద్యోగులకు సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.సమావేశంలో పలువురు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# ఉన్నదానితో తృప్తి పడితేనే లాభం

- శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

మెదక్ జిల్లా శివ్వంపేట

మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో కొలువుదీరిన శిరిడి సాయి బాబాకు నేడు ఆషాడ మాసం బహుళ చతుర్దశి పురస్కరించుకొని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన అర్చకులు శాస్త్రుల నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ శ్రీ సాయి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ .ఉన్నదానితో తృప్తిపడక ఆకాశానికి నిచ్చెనలు వేస్తుంటాం. సాయి! ఈ ఆశ తీర్చు. ఈ కోరిక తీర్చు' అని ఎడతెగకుండా ప్రార్థనలు చేస్తాం. శ్రీ సాయి దయగల తండ్రి. తన భక్తులకు ఏం కావాలో?, ఏరి అవసరమో మనకంటే శ్రీసాయికే బాగా తెలుసు, బాలాన మనస్ఫూర్తిగా వేడుకుంటే అపాయాలు, నష్టాల నుంచి తపించి గట్టున పడవేస్తారు.దామోదర్ సావ్రాన్ రాసనే కాసార్ ఉరఫ్ దామూ అన్నా అహ్మద్నగర్ వాసి, గొప్ప ధనవంతుడు, ఒకసారి దామూ అన్నారు దొంబాయి నుంచి ఒక మిత్రుడు లేఖ రాశాడు. పత్తితో బట్టీ వ్యాపారం మంచి లాభకరంగా "ఉందని, దాదాపు రెండు లక్షల వరకు లాభం సంపాదించవచ్చని ఆ లేఖలో ఉంది. సమయం జమించిపోతే ధర తగ్గిపోతుంది కాబట్టి వెంటనే సమాధానం రాయాలని కోరాడు. అయితే దామూ అన్నా ఎటూ నిర్ణయించుకోలేకపోయాడు.
వెంటనే శ్యామాకు ఉత్తరం రాశాడు. తాను చేయబోయే వ్యాపారం లాభసాటో, కాదో నడిగి తెలుసుకోవాలని, బాబా సలహాపై తన వ్యాపారం ఆధారపడి ఉందనేది అందులోని సారాంశం. శ్యామా ఆ ఉత్తరాన్ని బాలా ముందుంచాడు. బాలా విషయమేమిటని అడిగారు. ఉత్తరాన్ని శ్యామా చదవబోయేంతలో బాబాయ్ ఇలా అన్నారు.
"ఏమిటీ? దామూ ఏవో ఎత్తులు వేస్తున్నట్టున్నాడు. భగవంతుడు ఇచ్చిన దాంతో తృప్తిపడర ఆకాశానికి నిచ్చెనలు వేస్తున్నట్టున్నాడు. ఎందుకంత ఆరాటం?. సరే ఆ ఉత్తరం చదువు"
'నా మనసులోని కోరిక తీరిస్తే బాబాకు సగం లాభాని పంచుతాను' అనుకునాడు బాలా దగ్గర దావరికం ఏముంటుంది? రామూ అంతరంగా నికనిపెట్టిన బాంప్రాపంచిక విషయాల్లోకి నను లాగకు బాబూ నేను జోక్యం చేసుకోను" అన్నాడు. బాలా మనసు కనిపెట్టిన దామూ తన వ్యాపార ప్రయతాని మానుకునాడు.
కొద్దిరోజులనే పత్ని వ్యాపారంలోకి దిగిన అతని స్నేహితులు పూర్తి నష్టా



ల్లో మునిగాడు పాడు చేస్తాయి. చేదు మాత్రలు అనారోగ్యాన్ని పోగొడతాయి. తల్లి మేలుల బాబాకు భూత భవిష్యత్తు వర్తమానాలను గురించి తెలియంది పలె లేరు తీసిరాలు ఏరో మాత్రలు ఇస్తుంది. బాబా దయగల తల్లి వంటివారు తన భక్తులు భవిష్యత్ వర్తమానాలు రాస గురించి బాగా తెలిసినవారు. ఈ కార్యక్రమంలో భక్తులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి అకాల మరణం కుటుంబానికి తీరని లోటు



- బాధిత కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ పుల్యా నాయక్

బిజినపల్లి ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి):

బిజినపల్లి మండలం మీట్యా తండా వాసి శాంతి అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని గ్రామ సర్పంచ్ పుల్యా నాయక్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం గ్రామ సర్పంచ్ పుల్యా నాయక్ మరణించిన శాంతి కుటుంబాన్ని స్వయంగా సందర్శించి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆయన ఈ కష్ట సమయంలో తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. శాంతి గారి అకాల మరణం మనందరినీ కలిచివేసిందని, ఆ కుటుంబానికి తన వంతు సహాయంగా తక్షణమే రూ.10,000/ ఆర్థిక సహాయాన్ని అందజేశానని సర్పంచ్ తెలిపారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం వెంటనే సహాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు .ఆ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన కోరుకున్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం కోసం కూడా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాంతి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. సర్పంచ్ చూపిన మానవత్వానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కష్టంలో ఉన్న కుటుంబానికి తక్షణ సహాయం అందించడం ద్వారా గ్రామంలో సర్పంచ్ పై గౌరవం మరింత పెరిగిందని పేర్కొన్నారు.

# జగ్గారెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారు



- రాహుల్ గాంధీ కాదు కదా... స్వయంగా సోనియా గాంధీ వచ్చి ప్రచారం చేసిన జగ్గారెడ్డి సంగారెడ్డిలో గెలవడు...
- సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి వుదయం

జగ్గారెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని, అబద్ధాలు చెప్పడంలో ఆయనకు ఆస్కార్ అవార్డు ఇచ్చినా తక్కువేనని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
''చచ్చిన బర్రె పది తూముల పాలు ఇచ్చినట్లు గతంలో జరిగిన విషయాలను పదేపదే చెప్పుకోవడం మానుకోవాలి'' అని విమర్శించారు. రాహుల్ గాంధీ సభ కోసం రూ.6.5 కోట్లు అప్పు తెచ్చానని జగ్గారెడ్డి చెబుతున్నారని, తాను ఎన్ని కోట్లు అప్పులు తెచ్చానన్నది సంగారెడ్డి ప్రజలకు ఎందుకు సంబంధమని ప్రశ్నించారు. పార్టీ పెద్దల మెప్పు పొందేందుకే అప్పుల కథలు చెబుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి సంగారెడ్డికి వచ్చిన సమయంలో ప్రభుత్వ హోదా లేని జగ్గారెడ్డికి, ఆయన భార్యకు సీఎం వేదికపై చోటు దక్కకపోవడంతో ఏర్పడిన అసంతృప్తిని హరీష్ రావుపై విమర్శల రూపంలో వ్యక్తం చేస్తున్నారని చింత ప్రభాకర్ అన్నారు.
కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి, కౌన్సిలర్ లు పొన్న రాజేందర్ రెడ్డి , లాడే మల్లేశం, జాఫర్, నాయకులు విష్ణు, కసిని శ్రీకాంత్, లాడే బాలు, అజీమ్ గోవర్ధన్ రెడ్డి వాజిద్ దిలీప్ సంగమేశ్ అఖిల్ తదితరులు ఉన్నారు.

# లక్ష మందితో సంగారెడ్డి లో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- సంగారెడ్డి సీఎం బహిరంగ సభ ఏర్పాట్లపై సెక్రటేరియట్ లో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమీక్ష
- సమీక్ష సమావేశం లో పాల్గొన్న సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్ ఖేడ్
- ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి

సంగారెడ్డి వుదయం

ఈనెల 15న సంగారెడ్డిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లపై సచివాలయంలోని తన ఛాంబర్‌లో నీటిపారుదల, పౌర సరఫరా శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్‌తో బాధపడుతుండటం వల్ల ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు.ఈ సందర్భంగా సభకు భారీ జన సమీకరణ, వేదిక ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డికి చేరుకుంటారని, సాయంత్రం 4 గంటల వరకు సంగారెడ్డిలో ఉంటారని నేతలు వెల్లడించారు.



సీఎం సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని, జన సమీకరణ, భద్రత, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్, జగ్గారెడ్డి అధికారులకు సూచించారు.ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుండి నియోజకవర్గానికి ఒకరు చొప్పున, మొత్తం పది మంది లబ్ధిదారులకు సీఎం రేవంత్ రెడ్డి సభా వేదికపైనే స్వయంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తారని మంత్రి తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సూచించారు. సుమారు లక్ష మంది జనంతో ఈ భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# పేటలో నమ్మించి మోసం చేసిన బంగారు వ్యాపారి

- ఇచ్చిన నమూనాకు అందించిన ఆభరణానికి తేడా ఉంది
- కేడియం విషయంలో అనుమానం
- దివ్య అనే మహిళ ఆరోపణ

నారాయణపేట ఆగస్టు11 (వుదయం ప్రతినిధి)

నారాయణపేటలోని పవన్ జువెల్లర్స్‌లో బంగారు ఆభరణం తయారీ విషయంలో దివ్య అనే మహిళకు బంగారు వ్యాపారి నమ్మించి మోసం చేసినట్లు ఆమె ఆరోపించారు. తన తల్లి ప్రమిలమ్మతో కలిసి తాను కోరుకున్న పొడవైన గొలుసు నమూనాను దుకాణంలో ఇచ్చి, అదే నమూనా ప్రకారం బంగారు ఆభరణం తయారు చేయాలని ఆర్డర్ ఇచ్చినట్లు దివ్య తెలిపారు. ఇందుకు సంబంధించి ముందస్తుగా రూ.15 వేల చెల్లించినట్లు పేర్కొన్నారు. అయితే ఆభరణం తయారైన తర్వాత పరిశీలించగా.. తాను ఇచ్చిన నమూనాకు, తనకు అందించిన ఆభరణానికి తేడా ఉందని దివ్య ఆరోపించారు. గొలుసు నమూనా, వెడల్పు, బంగారం బరువు, రాళ్ల బరువు వంటి అంశాల్లోనూ తేడాలు ఉన్నాయని తెలిపారు. ఇక బంగారం నాణ్యత, స్వచ్ఛత విషయంలోనూ తేడా ఉన్నట్లు దివ్య ఆరోపిస్తున్నారు. తనకు ఉండాల్సిన స్వచ్ఛత 91.63 కాగా.. తనకు అందిన బంగారంలో 90.13 మాత్రమే ఉన్నట్లు గుర్తించామని ఆమె తెలిపారు. అలాగే కేడీఎం విషయంలోనూ అనుమానాలు ఉన్నాయని దివ్య పేర్కొన్నారు. బంగారం



బరువు, నికర బంగారం, రాళ్ల బరువు, స్వచ్ఛత, కేడీఎంకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని ఆమె కోరుతున్నారు. మరోవైపు.. తాను పాత బంగారం ఇచ్చిన తర్వాత కొత్త బంగారం ఇచ్చినట్లు చెప్పారని కూడా దివ్య ఆరోపించారు. అంతేకాదు, తాను ఆర్డర్ చేసిన బంగారాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి, అదే బంగారాన్ని తిరిగి తనకు తీసుకొచ్చి ఇచ్చినట్లు అనుమానం ఉందని ఆమె ఆరోపించారు. తాను చెల్లించిన డబ్బుకు, తాను ఇచ్చిన నమూనాకు అనుగుణంగా ఆభరణం ఇవ్వడంతో పాటు బంగారం నాణ్యత, స్వచ్ఛత, బరువు, కేడీఎం తదితర అంశాలపై పూర్తి లెక్కలు, స్పష్టత ఇవ్వాలని దివ్య డిమాండ్ చేస్తున్నారు. తాను ఇచ్చిన బంగారం ఏమైంది? తాను ఆర్డర్ చేసిన బంగారం ఎక్కడ ఉపయోగించారు? బంగారం స్వచ్ఛతలో తేడా ఎందుకు వచ్చింది? ఆభరణం నమూనాలో మార్పులు ఎందుకు జరిగాయి? అనే ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని ఆమె కోరుతున్నారు.

# నేరగాళ్లపై నిఘా..నేరాలపై ఉక్కుపాదం!



- ప్రజాభద్రతే పోలీసుల తొలి ప్రాధాన్యం
- పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి.. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు
- సైబర్ మోసాలు, గంజాయి, అక్రమ ఇసుక, మట్కా, జూదంపై కఠిన చర్యలు
- బ్లాక్‌స్పాట్ల గుర్తింపు.. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై
- ఉక్కుపాదం: ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల ఆగస్టు 11 (వుదయం బ్యూరో)

మంగళవారం: నేరాల నియంత్రణలో రాజీ పడొద్దు.. నేరస్తులపై కఠినంగా వ్యవహరించండి.. బాధితులకు సత్వర న్యాయం అందించండి. ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యంగా భావించి క్షేత్రస్థాయిలో మరింత అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్., అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారీగా నేరాల పరిస్థితి, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలను ఎస్పీ సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేసును సకాలంలో నమోదు చేయడంతో పాటు దర్యాప్తు పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యను సానుకూలంగా స్వీకరించి, చట్టపరమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.

**సీసీటీఎన్ఎస్.. పూర్తి స్థాయిలో వినియోగం**

పోలీసింగ్‌లో సాంకేతికతను మరింత సమర్థంగా వినియోగించాలని ఎస్పీ సూచించారు. *సీసీటీఎన్ఎస్ (2.0)*లో అందుబాటులో ఉన్న టూల్స్, ఫీచర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. కేసుల నమోదు నుంచి దర్యాప్తు పురోగతి వరకు ప్రతి అంశాన్ని సక్రమంగా అప్డేట్ చేయడం ద్వారా పోలీసింగ్‌లో పారదర్శకత, వేగం, సామర్థ్యాన్ని పెంచాలని ఆదేశించారు.

**అక్రమ కార్యకలాపాలకు చెక్**

సైబర్ మోసాలు, ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాలను ముందుగానే అడ్డుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణా, గంజాయి అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపు, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. నేరాల వెనుక ఉన్న ప్రధాన వ్యక్తులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బ్లాక్‌స్పాట్లపై ప్రత్యేక నజర్రుతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజల్లో పోలీసులపై మరింత విశ్వాసాన్ని పెంచాలి" అని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీ కె. శంకర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు



# మేడికుందకు అక్షయపాత్ర

వట్‌పల్లి, ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి):

వట్‌పల్లి మండలం మేడికుంద ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నుంచి అక్షయపాత్ర మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమైంది. గతంలో పాఠశాలలో వంట కార్మికుల ద్వారా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేవారు. అయితే విద్యార్థులకు అక్షయపాత్ర భోజనం అందించాలని తల్లిదండ్రులు కోరడంతో ఎంఈఓ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. దీంతో డీఈఓ అనుమతితో పాఠశాలలో అక్షయపాత్ర భోజనం ప్రారంభమైంది.ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజనం అందించారు. పథకం ప్రారంభానికి కృషి చేసిన సర్పంచ్, అధ్యక్షురాలు, ఉపసర్పంచ్, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# కస్తూర్బా బాలికల పాఠశాల అంటే భవిష్యత్ తరాలకు బాటలు వేసే విద్యాలయం

- నీరు, టాయిలెట్స్, పారిశుద్ధ్యం, మురుగునీరు, లేకపోవడం బాధాకరం
- బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య

చిన్నంబావి మండలం 11 (వుదయం రిపోర్టర్)

చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య గురువారం సందర్శించి, పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను పరిశీలించారు. పాఠశాలలో గత నాలుగు రోజులుగా స్టార్టర్, బోరు మోటార్లు కాలిపోవడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిన విషయాన్ని తెలుసుకుని తక్షణ ఏర్పాటు ఎందుకు చేయలేదని బాధ వ్యక్తం చేశారు. నీటి సమస్య తలెత్తిన నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం వివిధ గ్రామాల నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నట్లు ప్రిన్సిపాల్ విశ్వ మేడం, ఎస్ఓ సుజాత మేడం తెలిపారు. బోరు మోటారు స్టార్టర్ కాలిపోవడంతో నీటి సరఫరా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని, అనంతరం మరమ్మతులు చేయడంతో నీరు రావడం ప్రారంభమైందని తెలిపారు. పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థినులు ఉండగా, అందుకు అనుగుణంగా మరుగుదొడ్ల సౌకర్యం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. క్లాస్ రూమ్‌లకు సమీపంలోనే రెండు నెలలుగా మురుగునీరు నిలిచిపోవడంతో దుర్వాసన వస్తోందని, దోమలు, పాములు, తేళ్ల బెడద కూడా ఉందని బీజేపీ నాయకులు ఆరోపించారు. విద్యార్థినులు అదే పరిసరాల్లో తరగతులకు హాజరవుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పారిశుద్ధ్య సమస్యల కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు."తల్లిదండ్రులు తమ





పిల్లలను మంచి విద్య అందుతుందనే నమ్మకంతో పాఠశాలలో చేర్పించారు. కానీ తరగతి గదుల పక్కనే మురుగునీరు నిలిచి, దుర్వాసన వస్తున్న ఈ పరిస్థితుల్లో విద్యార్థినులు ఎలా చదువుకుంటారు పాలకులు, అధికారులు ఇప్పటికైనా కళ్లారా చూసి స్పందించాలి" అని బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య అన్నారు. పాఠశాలలోని సమస్యలను పరిష్కరించుకోవాలని తమకు సూచిస్తున్నారని, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవడం లేదని పాఠశాల సిబ్బంది తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది కూడా పారిశుద్ధ్య సమస్యల కారణంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే డ్రైనేజీ పైపుల మరమ్మతులు చేపట్టి, బ్లాక్ అయిన మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు, శాశ్వతంగా మురుగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణంలో విద్య అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు కురవ చిన్న మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ సింగరాజు బీసన్న, బీజేపీ నాయకులు పల్లె మద్దిలేటి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**సర్పంచ్ కానుగుల విజయస్వామి పరామర్శ**

**దౌల్తాబాద్ ఆగస్టు 11 (వుదయం):**
మండలంలోని ముబారస్‌పూర్ గ్రామానికి చెందిన శేర్‌పల్లి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కానుగుల విజయస్వామి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. యాదగిరి మృతి కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.మృతుని కుటుంబ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్, గ్రామస్తులు కోరారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.



## గజ్వేల్ జాలిగామ బైపాస్ రోడ్డు



**వెంటనే మరమ్మతులు చేపట్టాలని పంజాల అశోక్ గౌడ్ డిమాండ్**

**గజ్వేల్, ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి)**
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణం నుంచి రామాయంపేట వెళ్లే జాలిగామ బైపాస్ రోడ్డు సంపూర్ణంగా గుంతలమయమై వాహనదారులకు నరకప్రాయంగా మారిందని గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతినిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ కీలక రహదారిలో పెద్ద ఎత్తున గుంతలు పడటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. గతంలో పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు, పాలకులు స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, నాయకులు ఇప్ప స్వామి, బార్ అరవింద్, శాతం స్వామి, కర్నాలు శ్రీనివాస్, గణపతి, మహేష్ చారి, జీడిపల్లి మధు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాల పరిసరాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి



**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**మహబూబ్ నగర్ ఆగస్టు11 (వుదయం ప్రతినిధి)**
మహబూబ్‌నగర్ జిల్లాలోని వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా, పాములు, విషపురుగులకు ఆవాసంగా మారకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం వసతి గృహాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపై అన్ని సంక్షేమ శాఖల అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల పరిసరాలు, గదులు, వంటశాలలు, మరుగుదొడ్లు, ఇతర ప్రదేశాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.వసతి గృహాల పరిసరాల్లో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, పొదలు, నిల్వ నీరు లేకుండా చూడాలని తెలిపారు. పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను ఎప్పటికప్పుడు తొలగించి, వ్యర్థాలను సక్రమంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పాములు, ఇతర విషపురుగులు దాగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు.
విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పాముకాట్ల నివారణకు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. వసతి గృహాల భవనాల చుట్టూ పరిశుభ్రతను పాటించడంతో పాటు రాత్రి వేళల్లో తగినంత వెలుతురు ఉండేలా లైటింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేసి, తరచూ తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## మానవ అక్రమ రవాణాను నిర్మూలిద్దాం



**ఆడపిల్లలను ప్రోత్సహించి ఉన్నతంగా చదివించాలి: ఎంఈఓ గజ్జెల కనకరాజు**

**దౌల్తాబాద్, ఆగస్టు 11(వుదయం):**
మానవ అక్రమ రవాణాను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు పిలుపునిచ్చారు. జిల్లా మహిళా సాధికారత, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తిర్మలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవ అక్రమ రవాణా నిరోధక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గజ్జెల కనకరాజు ఆధ్వర్యంలో అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా సమాజాన్ని పట్టిపీడిస్తున్న అత్యంత దురదృష్టకరమైన సమస్య అని అన్నారు. నేటి సమాజంలో ఆడ, మగ అనే తేడా లేకుండా అందరూ సమానమేనని, ప్రభుత్వం ఇరువురికీ సమాన అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. పురాతన కాలంలో ఉన్న వివక్షకు భిన్నంగా నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు.
ప్రతి ఆడపిల్లను తల్లిదండ్రులు బాగా చదివించాలని, విద్యతోనే వారికి మంచి భవిష్యత్తు లభిస్తుందని సూచించారు. దేశ ప్రథమ పౌరురాలిగా మహిళ ఉండటం నేటి సమాజంలో మహిళల అభివృద్ధికి, సాధికారతకు నిదర్శనమని అన్నారు. ఆడపిల్లలను చదువులో ప్రోత్సహించి, వారి హక్కులను కాపాడుతూ మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో జిల్లా ఆర్థిక అక్షరాస్యత విభాగం ప్రతినిధి నాగరాజు, స్థానిక ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నగేష్, వసుంధర, మహేశ్వరి, రజిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానానికి వ్యతిరేకంగా ఢిల్లీలో మాల సంఘాల ధర్నా





**కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ మల్లు రవిని కలిసిన మాల జేఏసీ నాయకులు**

**దౌల్తాబాద్ ఆగస్టు 11 (వుదయం):**
ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానం వల్ల మాల కమ్యూనిటీకి జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ, మాల స్టూడెంట్స్ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందల భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి మాల సంఘాల నాయకులు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానం అమలుతో మాల కమ్యూనిటీ విద్య, ఉద్యోగ రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మాలల జనాభాను తక్కువగా చూపుతూ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. గత 16 నెలల్లో విడుదలైన 14 ఉద్యోగ నోటిఫికేషన్లలో 10 నోటిఫికేషన్లలో మాలలు, ఇతర 25 ఉపకులాలకు ఒక్క ఉద్యోగం కూడా దక్కని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గంలోని దాదాపు 58 కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
కేంద్ర మంత్రికి వినతిధర్నా అనంతరం మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందల భాస్కర్, గౌరవ చైర్మన్ చెరుకు రామచంద్ర ఆధ్వర్యంలో నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిని ఢిల్లీలో కలిశారు. తెలంగాణలో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని, రోస్టర్ విధానం కారణంగా ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్న పరిస్థితులను వారి దృష్టికి తీసుకెళ్లారు.
మాలల జనాభాను రాష్ట్ర ప్రభుత్వం తక్కువగా చూపుతున్న తీరును ఖండించాలని, మాలలకు 7 శాతం రిజర్వేషన్ కల్పించాలని నాయకులు కోరారు. తమ డిమాండ్లపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించినట్లు మాల సంఘాల జేఏసీ నాయకులు తెలిపారు. మాలల డిమాండ్లు న్యాయమైనవని, వారికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.
జాతీయ స్థాయికి ఉద్యమం
గత 16 నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా ఉద్యమిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదని మాల సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. దీంతో ఉద్యమాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేతలు, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలిసి తెలంగాణలో జరుగుతున్న పరిణామాలను వివరించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఢిల్లీలోని వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, కేంద్ర మంత్రులను కలిసి మాల కమ్యూనిటీకి జరుగుతున్న అన్యాయాన్ని వివరించనున్నట్లు తెలిపారు. రాజ్యాంగబద్ధంగా తమకు దక్కాల్సిన హక్కులు, అవకాశాలు సాధించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ మంత్రి నర్సింహ, వైస్ చైర్మన్లు తుమ్మ శ్రీనివాస్, సేపూరి ప్రణయ్, మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్, తాలూకా అనిల్, జాతీయ మాల మహానాడు అధ్యక్షులు గోపాజు రమేష్, పాముల సుధాకర్, ఆనంద్, పందుగ భానుతేజ, బత్తుల రమేష్, చీమలదారి నాగేశ్వరరావు, డబ్బా రాములు, కాంచమి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరపాలి

**రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించిన కడతల అరవింద్‌రెడ్డి**

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి:**
జిల్లాలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ ఉత్తర్వులు, విద్యా చట్టాలు, నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ న్యాయశాస్త్ర విద్యార్థి, సామాజిక కార్యకర్త కడతల అరవింద్‌రెడ్డి భారత రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించారు. ఆగస్టు 4న సమర్పించిన వినతిపత్రం ఆగస్టు 7న రాష్ట్రపతి కార్యాలయానికి చేరినట్లు ఆయన తెలిపారు.
జి.ఓ.ఎం.ఎస్. నెం.1, 42, 91తో పాటు విద్యా హక్కు చట్టం-2009, తెలంగాణ విద్యా చట్టం తదితర నిబంధనల అమలులో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై గతంలో జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు సంబంధిత అధికారులకు 15 నుంచి 20 వరకు ఫిర్యాదులు, ప్రతినిధ్యాలు సమర్పించినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని, తన ప్రతినిధ్యాన్ని చట్టప్రకారం పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేయాలని హైకోర్టు సంబంధిత అధికారులను ఆదేశించిన విషయాన్ని రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలకు నిర్దిష్ట తరగతుల వరకు మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ, అంతకుమించి తరగతులు నిర్వ



హిస్తున్నారన్న ఆరోపణలపై విచారణ చేపట్టాలని కోరారు. అలాగే సీబీఎస్ఈ, ఇంటర్నేషనల్, టెక్నో, కేంబ్రిడ్జ్ తదితర పేర్లతో ప్రచారం చేస్తున్న పాఠశాలలకు సంబంధించి అనుబంధం, అనుమతుల పై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
అవసరమైన తనిఖీలు నిర్వహించకుండానే కొన్ని విద్యాసంస్థలకు అనుమతులు మంజూరు చేసినట్లు వచ్చిన ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరపాలని కోరారు. పాఠశాలల తనిఖీ నివేదికలు, తనిఖీ నోట్లు, వీడియో రికార్డులు, ఛాయాచిత్రాలు, పంచనామాలు, కారణం చూపు నోటీసులు, తీసుకున్న చర్యల నివేదికలు తదితర రికార్డులను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.నిబంధనల ఉల్లంఘనలు విచారణలో నిజమని తేలితే సంబంధిత విద్యాసంస్థలు, బాధ్యులైన అధికారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అరవింద్‌రెడ్డి కోరారు. విద్యార్థుల విద్యా హక్కులు, భద్రత, చట్టబద్ధమైన విద్యా వ్యవస్థ పరిరక్షణ దృష్ట్యా ఈ అంశాన్ని ప్రజాప్రయోజన అంశంగా పరిగణించి సమగ్ర విచారణ చేపట్టాలని రాష్ట్రపతిని కోరినట్లు తెలిపారు.

## సమస్యలను గుర్తించి పరిష్కరించడమే ప్రజాబాట ఉద్దేశ్యం

**గజ్వేల్ విద్యుత్ శాఖ డీఈఈ స్వామి**

**దౌల్తాబాద్, ఆగస్టు 11 (వుదయం):**
విద్యుత్ వినియోగదారుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించడమే ప్రజాబాట కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని గజ్వేల్ విద్యుత్ శాఖ డీఈఈ స్వామి అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు పర్యటించి స్థానికంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిశీలించారు.
ఈ సందర్భంగా డీఈఈ స్వామి మాట్లాడుతూ.. గ్రామాల్లో విద్యుత్ సరఫరా, విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర అంశాలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన చిన్నపాటి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.
విద్యుత్ వ్యవస్థకు సంబంధించి పెద్ద మొత్తంలో నిధులు అవసరమయ్యే సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన బడ్జెట్ కేటాయింపుల కోసం ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపించనున్నట్లు తెలిపారు. వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులు నేరుగా గ్రామాల్లోకి వెళ్లి సమస్యలను తెలుసుకునేలా ప్రజాబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.



ప్రతి వారం మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ సరఫరాలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే గుర్తించి పరిష్కరించడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో రాయపోల్ ఏఈఈ శ్రీనివాసరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సర్పంచ్ మాసంపల్లి రాజు, ఉప సర్పంచ్ హనుమంతు రాజు, విద్యుత్ శాఖ అధికారులు ఆంజనేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 4 లేన్ల రహదారిగా శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్!

**మన్ననూరు-శ్రీశైలం మధ్య 54 కి.మీ. మేర నిర్మాణం**

**అచ్చంపేట, ఆగస్టు11 (వుదయంప్రతినిధి )**
నల్లమల అటవీ ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్లో ప్రతిపాదించిన ఎలివేటెడ్ కారిడార్ను రెండు లేన్లకు బదులుగా నాలుగు లేన్లుగా నిర్మించేందుకు కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టును కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ నుంచి ఎన్ హెచ్ ఏఐకి బదిలీ చేసినట్లు తెలుస్తోంది. మన్ననూరుశ్రీశైలం మధ్య సుమారు 54 కిలోమీటర్ల మేర ఈ రహ దారి నిర్మాణం చేపట్టనున్నారు. నాలుగు లేన్లుగా మా ర్పుతో ప్రయాణికులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ప్రస్తుతం సుమారు రూ.7,668 కోట్లుగా అంచనా వేసిన వ్యయం, నాలుగు లేన్ల మా ర్పుతో పెరగవచ్చు. మరోవైపు ప్రాజెక్టు నిర్మా

**పర్యావరణ అనుమతులపై సందిగ్ధం**

ణానికి సుమారు 2 లక్షల చెట్లను తొలగించాల్సి ఉంటుందని అంచనా.



దీంతో రహదారి అభివృద్ధితో పాటు టైగర్ రిజర్వ్ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఏ మేరకు లభిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

## మహిళల సౌభాగ్యానికి ప్రతీక గోరింటాకు

**నారాయణపేట టౌన్ ఆగస్టు11 (వుదయం ప్రతినిధి)**
తెలుగు సాంప్రదాయంలో ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు సంబరాలు జరుపుకోవడం సౌభాగ్యానికి ఆరోగ్యానికి ప్రతిక అని ముఖ్యంగా ఆడపడుచులు ఏకమై చేతులకు గోరింటాకు పెట్టుకోవడం వేడిని తగ్గించడంతోపాటు ఇన్ఫెక్షన్ లనుండి రక్షిస్తుందని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయమైన గోరింటాకు సంబరాలు ప్రపంచానికే ఆదర్శం అని కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీత, ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ అన్నారు. మంగళవారం సాయి విజయ కాలనిలో మహిళలు గోరింటాకు సంబరాలు వైభంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో స్వాతి



,స్వప్న ,విజయ, ప్రసన్న లక్ష్మి, పార్వతి ,విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడిగా ఎస్ వెంకటేష్ మహారాజు

**ఉపాధ్యక్షులు గా శాంతి బాయ్.**

**ఆగస్టు 11,(బషీర బాద్ వుదయం):**
బషీరాబాద్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా బషీరా బాద్ గ్రామ సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్ ను, ఉపాధ్యక్షులుగా బోజ్యానాయక్ తండా సర్పంచ్ శాంతి బాయ్ లను మండల పరిధిలోని 39 గ్రామాలకు చెందిన సర్పంచ్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళ వారం మండల కేంద్రం లోని రైతు వేదికలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్పంచుల నూతన సంఘం ఏర్పాటు సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే సమక్షం లో మండలానికి చెందిన సర్పంచులు ఏకగ్రీవం గా మండల అధ్యక్షుడి ని ఉపాధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని ఆయా కార్యక్రమాలలో సర్పంచులు కలసి కట్టుగా భాగస్వాములై పంచాయతీ ల సమగ్ర అభివృద్ధికి కృషి చేసి నియోజకవర్గం లోన్ బషీరా బాద్ మండలాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దాలని ఎమ్మెల్యే సర్పంచులకు సూచించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తమ పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయక ఎప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ పంచాయతీల సంక్షేమ అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే సహాయ సహకారాలతో నిరంతర కృషి చేస్తామని వారు తెలిపారు . ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులను స్థానిక ఎమ్మెల్యే మరియు సర్పంచులు ఘనంగా సన్మానించి అభినందించారు.



## మృతుడి కుటుంబానికి పరామర్శ రూ పదివేల ఆర్థిక సాయం



**రాష్ట్రం ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**

**వెల్దండ ఆగస్టు 11 (వు దయం )**
మండల పరిధిలోని చేర్యార్ గ్రామపంచాయతీకి చెందిన చేర్క వెంకటయ్య ఇటీవల మృతి చెందిన విషయం గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదే గ్రామానికి చెందిన వంగూరి లక్ష్మయ్య ప్రమాదవశాత్తు కాళ్లకు గాయమై చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, వారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు,జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ సర్పంచ్ అంజి నాయక్, మైసయ్య, మాజీ ఎంపీటీసీ భీమయ్య,ఉప సర్పంచ్ కొండల్,నర్సింహ,నాయకులు తారాసింగ్,మెండే శ్రీను,వార్డు సభ్యులు లాలయ్య,రమేష్,అల్లే సందీప్,సాయి, శ్రీరాములు,బాలయ్య, గడ్డం శశికాంత్ తదితరులు పాల్గొన్నారు

## తంగళ్లపల్లి కిష్టాస్వామి గుట్టపై బీజేపీ ఆత్మీయ సన్మాన వేడుక



**మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్**

**కోహెడ ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి) :**
తంగళ్లపల్లి కిష్టాస్వామి గుట్టపై బీజేపీ జిల్లా, మండల పదాధికారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంతో పాటు మండల కార్యవర్గ సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిద్దిపేట బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, తడిసిన రాజశేఖర్ రెడ్డి, గుర్రాల లక్ష్మారెడ్డి విశిష్ట అతిథులుగా హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమార్, పైడిపల్లి పృథ్వీరాజ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్ నాయక్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పెర్యాల సాగర్ రావు, ఖమ్మం సత్యనారాయణ, పార్టీ సర్పంచులు మ్యాకాల స్వర్ణలత, సురేందర్ రెడ్డి, పకీడే సంపత్, కాతాం ఆమూల్య, రాజశేఖర్ రెడ్డి, మోర్చాల అధ్యక్షులు నాగు అజయ్, అన్నాడి లక్ష్మారెడ్డి, పొన్నాల శంకర్, బత్తిని మంజుల, బానోత్ సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని 27 గ్రామాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం




**ప్రిన్సిపాల్ మధు శ్రీవాస్తవ**

**దౌల్తాబాద్ ఆగస్టు 11 (వుదయం):**
దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ఉచితంగా అందిస్తున్న నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థులకు విద్యాభ్యాసానికి అవసరమైన నోట్ పుస్తకాలను కళాశాల ప్రిన్సిపాల్ మధు శ్రీవాస్తవ చేతుల మీదుగా పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న నోట్ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతూ, పాఠ్యాంశాలను శ్రద్ధగా అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కళాశాల అధ్యాపక బృందం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.
ప్రభుత్వం ఉచితంగా నోట్ పుస్తకాలను అందించడం వల్ల తమ చదువుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుధాకర్, లక్ష్మీనారాయణ, దయానంద్, శివకుమార్, మంగ్యా నాయక్, శ్రీనివాసరెడ్డి, కే. శ్రీనివాస్, నాగేశ్వరరావు, పవన్‌కుమార్‌తో పాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

**(ఉదయం న్యూస్ బషీరాబాద్)**

**తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

బషీరాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన "సర్వసభ్య సమావేశంలో" పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారు..
గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో విస్తృతంగా చర్చించిన ఎమ్మెల్యే బీఎంఆర్ గారు..
గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి.
విద్యుత్ సరఫరా, లూజు వైర్లు, విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఏఈకి ఆదేశం.
రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్య నిర్వాహణపై సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలి.
ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలపై ఆరా.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.
అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మహారాజ్ గారు, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి గారు. ఎంపీడీవో సంపత్ కుమార్. ఎమ్మార్వో షాహిదా బేగం. వెంకట్రాం రెడ్డి. ఎంపీడీవో సంపత్ కుమార్ .అన్ని గ్రామాల సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు పాల్గొని సమావేశం నిర్వహించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి
# పింఛన్ అందజేస్తాం



**"మనియార్పల్లి సర్పంచ్ రాజ్ కుమార్"**

**కోహీర్ ఆగస్టు 11**
**( వుదయం ప్రతినిధి )**

కోహీర్ మండలంలోని మణియార్‌పల్లి గ్రామంలో మంగళవారం రోజు గ్రామ సభ నిర్వహించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని చెప్పారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలను వేగంగా అమలు చేస్తున్నారు.అన్నారు ఆగస్టు 15 నాటికి అర్హులైన వారందరికీ నూతన పింఛన్లు మంజూరు చేస్తామని వెల్లడించారు.
ఏకకాలంలో రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మందికి పింఛన్లు అందజేసే ప్రక్రియ సాగుతోందని పేర్కొన్నారు.
గ్రామంలోని ఏ ఒక్క అర్హుడు కూడా ప్రభుత్వ పథకాలకు దూరం కాకుండా చూస్తామన్నారు.
గ్రామ సభలో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సర్పంచ్ నేరుగా అడిగి తెలుసుకున్నారు.
అర్హులైన వారు తమ దరఖాస్తులను సరిగ్గా పూర్తి చేసి అధికారులకు అందించాలని సూచించారు.
పంచాయతీ సిబ్బంది కూడా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు.
గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాల నిధులను సమకూరుస్తోందని స్పష్టం చేశారు.
సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి చేరుకోవడంలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.
ఈ సభలో స్థానిక వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ వినతులను అందించారు.
ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి పేద కుటుంబానికి అందేలా చర్యలు తీసుకొంటాం అని రాజ్ కుమార్ పేర్కొన్నారు .

# కొత్త పింఛన్లకు గ్రీన్ సిగ్నల్!

**అర్హులైన ప్రతి ఒక్కరూ వెంటనే దరఖాస్తు చేసుకోండి**
**చేయూత పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం**
**బెజ్జంకి, ఆగస్టు 11**
**(వుదయం ప్రతినిధి)**



కొత్త పింఛన్ల కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దూశెట్టి ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులతో పాటు ఫైలేరియా, డయాలసిస్ వంటి ప్రత్యేక కేటగిరీలకు చెందిన అర్హులకు చేయూత పథకం కింద పింఛన్లు అందనున్నాయని తెలిపారు. అర్హత ఉన్న ఒక్కరూ అవకాశం కోల్పోవద్దు.. సామాజిక భద్రత ప్రతి ఒక్కరి హక్కు" అని రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. అర్హులైన వారు అవసరమైన ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**ఎవరెవరికి పింఛన్లు?**
వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు , కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు
పింఛన్ వివరాలుదివ్యాంగులకు ₹4,016.. ఇతర ప్రధాన కేటగిరీలకు ₹2,016 చేయూత పోర్టల్ నుంచి దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తి వివరాలు మరియు అవసరమైన పత్రాలను గ్రామ పంచాయితీ కార్యదర్శి, లేక ఎంపిడివో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. అర్హత ఉన్నారా? ఆలస్యం చేయకండి.. మీ పింఛన్ కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు..

## ఈ–కేవైసీ పూర్తి చేసుకోవాలి



**ఆగస్టు 14 చివరి తేదీ..**
**రామబంటు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ విజ్ఞప్తి**
**దౌల్తాబాద్, ఆగస్టు 11(వుదయం):**

ఇండియన్ గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని రామబంటు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సూచించారు. ఈ-కేవైసీ పూర్తి చేసుకునేందుకు ఆగస్టు 14, 2026 చివరి తేదీ అని తెలిపారు.
ఇప్పటివరకు ఈ-కేవైసీ చేయించుకోని వినియోగదారులు ఆలస్యం చేయకుండా సమీపంలోని గ్యాస్ ఏజెన్సీని సంప్రదించాలని సూచించారు. అలాగే గ్యాస్ డెలివరీ సిబ్బంది ద్వారా లేదా ఆన్‌లైన్‌లో ఇండియన్ ఆయిల్ వన్ యాప్ ద్వారా కూడా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.ఆగస్టు 14లోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోని పక్షంలో ఆగస్టు 15 తర్వాత గ్యాస్‌పై లభించే సబ్సిడీ నిలిచిపోయే అవకాశం ఉందని, గ్యాస్ కనెక్షన్ రద్దయ్యే అవకాశం కూడా ఉంటుందని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా గడువులోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం రామబంటు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని ఫోన్: 9290993545లో సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా పోచమ్మకు బోనాలు

**మెదక్ జిల్లా అల్లదుర్గం**
**వుదయం (ప్రతినిధి)**

మంగళ హారతులు, డప్పు చప్పుళ్ల మధ్య పోచమ్మకు మహిళల మొక్కులు
అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం ఆషాడ మాస బోనాల జాతర ఘనంగా జరిగింది.ఉదయం నుంచే గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. గ్రామంలోని మహిళలు కుంకుమ రంగు చీరలు, పసుపు, పూలతో అలంకరించుకుని బోనాలు ఎత్తుకొని ఉత్సాహంగా తరలివచ్చారు.మంగళ హారతులు, డప్పు వాయిదాలు, మేళతాళాల నడుమ బోనాల ఊరేగింపు గ్రామ పురవీధుల గుండా కోలాహలంగా సాగింది. దారి పొడవునా పోతురాజు విన్యాసాలు భక్తులను,ఆకట్టుకున్నాయిఊరేగింపు అనంతరం మహిళలు పోచమ్మ ఆలయానికి చేరుకుని ఆలయం చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



గ్రామంలో సుభిక్షంగా ఉండాలని, వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మొదటి వార్డు నెంబర్ సత్యనారాయణ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు కృష్ణ గౌడ్, చేన్న కృష్ణగౌడ్ ,విట్టల్ రెడ్డి ,ఆంజనేయులు,రాజు గౌడ్ ,విట్టల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నరు...

## విద్యార్థులకు బంగారు,రజత పతకాలు




**బిజినపల్లి ఆగస్టు 11**
**(వుదయం ప్రతినిధి)**

సరూర్‌నగర్‌లో జరిగిన "ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే 2026 ఛాంపియన్షిప్" లో బిజినపల్లి మాస్టర్ జగన్ సెన్సాయి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.శాయినిపల్లి గ్రామానికి చెందిన పి.పరమేశ్వరి గోల్డ్ మెడల్, బాలేశ్వరి సిల్వర్ మెడల్,లిఖిత సిల్వర్ మెడల్ సాధించారు.అలాగే ముమ్మాయపల్లి గ్రామానికి చెందిన శివశంకర్ గోల్డ్ మెడల్ సాధించాడు. వీరందరూ కటా విభాగంలో 1వ, 2వ, 4వ స్థానాల్లో నిలిచి మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందుకున్నారు. ఛాంపియన్షిప్‌కు ముఖ్య అతిథిగా VIP అకాడమీ గ్రాండ్ మాస్టర్ హాజరయ్యారు. జడ్చర్ల నుండి వచ్చిన మాస్టర్ అష్ఫాక్ సెన్సాయి మాస్టర్ సయ్యద్ మరియు బిజినపల్లి మాస్టర్ జగన్ సెన్సాయి శిష్యులు ఈ విజయాలు సాధించడం విశేషం.ఈ సందర్భంగా మాస్టర్ జగన్ మాట్లాడుతూ, "వ్యాయామం శరీరానికి ఎంతో అవసరం. కరాటే అనేది ఆయుధం లేకుండా ఆత్మరక్షణ చేసుకోగలిగే కళ. దీని వల్ల విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇలాంటి ఈవెంట్స్ మరెన్నో నిర్వహించి యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తాము" అని తెలిపారు. విజేతలను శాయినిపల్లి గ్రామ సర్పంచ్ కె. శంకర్,ముమ్మాయపల్లి డిప్యూటీ సర్పంచ్ కే.రాము విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఎస్సై గారి చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ విజయంతో గ్రామంలో సంబరాలు నెలకొన్నాయి. గ్రామస్తులు విద్యార్థులు మరియు మాస్టర్ జగన్‌ను అభినందించారు.

# బొమ్మనపల్లి పంచాయతీ కార్యదర్శి ఇష్ట రాజ్యం

**అచ్చంపేట,ఆగస్టు11:**
**(వుదయం ప్రతినిధి )**

ఎవరైన ఒకేసారి మరణిస్తారు. వారికి ప్రభుత్వం ఒకే ఒకే సారి మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారు. కానీ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం బొమ్మన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి దానికి విరుద్ధంగా వ్యవహరించారు. ఒకే వ్యక్తి వేర్వేరు తేదీల్లో మరణించినట్లు చూపించి.. వారికి వేర్వేరు సర్టిఫికెట్లు జారీ చేశారు. అలా గ్రామంలోని చాలా మందికి తప్పుడు డెత్ సర్టిఫికెట్లు జారీ చేశాడు. అలాగే ఎవరైన పుట్టి ఏడాది దాటితే తప్పని సరిగా ఆర్డీవో ప్రొసిడింగ్ ఆధారంగా సర్టిపికెటు ఇవ్వాలి. కానీ ఇక్కడ మాత్రం అవేమీ పాటించకుండానే ఇష్టారీతిగా వ్యవహరించి బర్త్ సర్టిపికెట్లు ఇచ్చారు. ఒక్కో సర్టిపికెటుకు భారీగా చేతులు మారినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై పూర్తి స్థాయి విచారణ చేస్తే ఎన్నో విషయాలు వెలుగులోకి వస్తాయి.



ఉదాహరణ:
జల్లెల గోపయ్య 10 డిసెంబర్ 2023న మరణించినట్లు 15 డిసెంబర్ 2023న రిజిష్ట్రేషన్ (నెం. 90) చేసి డెత్ సర్టిపికెట్ (సీడీఎంఏ022615403517) ఇచ్చారు. కానీ అతనే 15 నవంబర్ 2023న మరణించినట్లు 03 మార్చి 2025న రిజిష్ట్రేషన్ (నెం. 07) చేసి డెత్ సర్టిపికెట్ (సీడీఎంఏ022615403488) జారీ చేశారు.
రాగుల బక్కమ్మ 16 జనవరి 2021న మరణించినట్లు 17 జనవరి 2021న రిజిష్ట్రేషన్ (నెం. 2) చేసి డెత్ సర్టిపికెట్ (సీడీఎంఏ022615413627) ఇచ్చారు. కానీ ఆమె 27 అక్టోబర్ 2024న మరణించినట్లు 24 డిసెంబర్ 2024న రిజిష్ట్రేషన్ (నెం. 18) చేసి డెత్ సర్టిపికెట్ (సీడీఎంఏ022615403578) జారీ చేశారు. : కొంగర చెన్నయ్య 23 ఫిబ్రవరి 2025న మరణించినట్లు 28 ఫిబ్రవరి 2025న రిజిస్టేషన్ (నెం. 4) చేసిడెత్ సర్టిపికెట్ (సీడీఎంఏ022615433582) జారీ చేశారు. కానీ అతను 12 మార్చి 2025న మరణించినట్లు 17 మార్చి 2025న రిజిష్ట్రేషన్ (నెం.8) చేసిడెత్ సర్టిపికెట్ (సీడీఎంఏ022615433538) జారీ చేశారు.
మేడమోని బాలయ్య 15 మార్చి 2022 మరణించినట్లు 28 మార్చి 2022న ఒకసారి 24 ఫిబ్రవరి 2023న, 10 జూన్ 2026న మరోసారి వేర్వేరు తేదీల్లో నమోదు చేసి వేర్వేరు డెత్ సర్టిపికెట్లు జారీ చేశారు.అదే విధంగా కొట్ర మాడెలు తండ్రి పుల్లయ్య 05122023 మొదటి సారి మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేయగా అదే వ్యక్తి కి రెండవ సారి 1312223 లో జారీ చేశారు. మూడవ సారి 1705225,నాల్గవ సారి 12o6 2025 జారీ చేశారు. అదే విధంగా కాట్రాజు పెంటయ్యకు 08022012లో రెండవ సారి 15042025,మూడవ సారి 1822012,నల్గొవ సారి 2802 2025 లో జారీ చేశారు

## గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీకి
# 13న స్పాట్ కౌన్సెలింగ్

**జిల్లా అదనపు కలెక్టర్**
**సిద్దిపేట, ఆగస్టు11**
**(వుదయం బ్యూరో)**

సిద్దిపేట జిల్లా పరిధిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లో 5, 6, 7, 8, 9వ తరగతులు మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 13న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తెలిపారు. సిద్దిపేట ఐడీవోసీ హాల్‌లో ఆగస్టు 13న ఉదయం 10:30 గంటలకు ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ అసలు ధృవీకరణ పత్రాలు (ఒరిజినల్స్) మరియు జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలని సూచించారు. విద్యార్థులు కౌన్సెలింగ్‌కు వచ్చేటప్పుడు మార్కుల మెమో (పాస్ సర్టిఫికేట్ / ఎస్ ఎస్ సి / ప్రీవియస్ క్లాస్ మార్కులు), కులం మరియు ఆదాయ ధృవీకరణ పత్రాలు , స్టడీ/బోనఫైడ్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డ్ మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తీసుకురావాలని స్పష్టం చేశారు. మిగిలిన సీట్ల భర్తీ ప్రక్రియను విద్యార్థుల అర్హత మరియు అందుబాటులో ఉన్న సీట్ల ఆధారంగా నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని నిర్దేశిత సమయానికి సిద్దిపేట ఐడీవోసీ హాల్‌కు హాజరుకావాలని అదనపు కలెక్టర్ కోరారు.

## పరిశోధన ప్రచురణ నైతికతపై
## గీతం ప్రొఫెసర్ మార్గదర్శనం



**పటాన్చెరు (వుదయం):**

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, స్కూల్ ఆఫ్ సీఎస్ఈ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ కొల్హాపూర్ (మహారాష్ట్ర)లోని డి వై పాటిల్ వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయం పరిశోధన ప్రచురణ నైతికత అనే అంశం నిర్వహించిన ఒకరోజు అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్.డీ.పీ)లో ముఖ్య వక్తగా పాల్గొని, ఉపన్యసించారు. న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్టీఈ) సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె సదస్యులకు మార్గదర్శనం చేసినట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.
నైతిక పరిశోధన, విద్వత్ ప్రచురణల ప్రాముఖ్యతపై డాక్టర్ పర్వేకర్ దృష్టి సారించినట్టు తెలిపారు. పరిశోధన సమగ్రత, ప్రచురణ నైతికత, సాహిత్య చోరీ నివారణ, పీర్ రివ్యూ, బాధ్యతాయుతమైన పరిశోధన ప్రవర్తన, నాణ్యమైన పరిశోధనను ప్రచురించడానికి ఉత్తమ పద్ధతులు వంటి కీలక అంశాలను ఆమె ప్రముఖంగా ప్రస్తావించినట్టు పేర్కొన్నారు.అధ్యాపక సభ్యులు, పరిశోధనా పండితులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, విద్యా పరిశోధనలో ఉన్నత నైతిక ప్రమాణాలను పాటించడంపై వారు వక్తతో చురుకుగా సంభాషించినట్టు తెలిపారు. ఈ ముఖాముఖి కార్యక్రమం, శాస్త్రీయ ప్రచురణలలో సమగ్రత, పారదర్శకత, జవాబుదారీతనం ప్రాముఖ్యతను నొక్కి చెప్పిందన్నారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సంగ్రామ్ పాటిల్, నిర్వాహక కమిటీతో పాటు అందులో పాల్గొన్న వారందరికీ డాక్టర్ పర్వేకర్ ధన్యవాదాలు తెలియజేసిందన్నారు. ఇటువంటి ఎఫ్.డీ.పీ.లు నైతిక పరిశోధన పద్ధతులను బలోపేతం చేస్తాయని, జ్ఞాన వినిమయాన్ని ప్రోత్సహిస్తాయని, సహకార అభ్యాసం ద్వారా విద్యా నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని ఆమె అభిప్రాయపడినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం






**సర్పంచులు,అధికారులు సమన్వయంగా పని చేయాలి**
**సమీక్ష సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**యాలాల ఆగస్టు 11**
**వుదయం ప్రతినిధి :-**

గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచులు అధికారులు సమన్వయంగా పనిచేయాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం యాలాల మండల సర్పంచుల, వివిధ శాఖల అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగాహాజరయ్యారు. సందర్భంగా వివిధ శాఖ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి సర్పంచులు కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్యలను సర్పంచులు అధికారులు కలిసి సమన్వయగా పనిచేసి త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. సర్పంచులకు అధికారులు సహకరించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ పథకాలను అమలు చేయడంలో ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యాశాఖలో మార్పు తేవడానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలలో టిఫిన్ కార్యక్రమం తో పాటు దుస్తులు షూస్ బెల్టు వంటి సామాగ్రిని అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యారంగంలో మార్పులు తేవడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. గ్రామాలను సమస్యలుంటే సర్పంచులు స్పందించి సంబంధిత అధికారులతో సహకారం తీసుకోవాలని సూచించారు. సర్పంచులు అధికారులు ఫోన్ చేసిన వెంటనే స్పందించాలని సూచించారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్య విద్యుత్ సమస్య వెంటనే పరిష్కరించాలని ఆ శాఖల అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. మండలానికి మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవికుమార్, ఎంపీడీవో శ్రీనిజ, తాసిల్దార్ గాయత్రి, యాలాల పి ఎస్ ఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని
## పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**వుదయం, తొగుట**

తొగుట మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ లింగాల నర్సవ్వ మృతి చెందడంతో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా నర్సవ్వ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. నర్సవ్వ మృతి కుటుంబానికి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, మృతురాలి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది రాజు, మాజీ అధ్యక్షుడు ఆక్కం స్వామి, నాయకులు పాగాల కొండల్ రెడ్డి, దేవునూరి పోచయ్య, బండారు రమేష్ గౌడ్, బైతి స్వామి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగల సాయి, చిక్కుడు ఉపలయ్య, చెరుకు మధుసూదన్ రెడ్డి, భర్రెంకల స్వామి, లింగాల కృష్ణ, మహేష్, వెంకట్, చిక్కుడు కర్ణాకర్ పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో చిరస్మరణీయుడు కామ్రేడ్ కుమ్మరి భీమయ్య

**కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిలుకూరి మహేందర్ రెడ్డి**
**సిద్దిపేట, ఆగస్టు 11**
**(వుదయం బ్యూరో)**

మంచితనానికి మారుపేరుగా నిలిచి, ప్రజలకు సేవ చేస్తే సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతారని నిరూపించిన మహనీయుడు దౌలాపూర్ ముద్దుబిడ్డ కామ్రేడ్ కుమ్మరి భీమయ్య" అని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ చిలుకూరి మహేందర్ రెడ్డి కొనియాడారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో కామ్రేడ్ కుమ్మరి భీమయ్య 22వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన స్థూపం వద్ద సిపిఐ, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దౌలాపూర్ గ్రామానికి సుదీర్ఘకాలం సర్పంచ్‌గా సేవలు అందించిన భీమయ్య, పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించారని గుర్తుచేశారు. నాటి ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడిగా ఎదిగి, ఎంతోమంది యువకులకు రాజకీయ ఓనమాలు దిద్ది నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.
ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ:గ్రామంలోని ఎస్సీ కాలనీతో పాటు ప్రతీ నిరుపేద కుటుంబానికి నీడ ఉండాలనే ఆశయంతో నాడే ఎన్నో ప్లాట్లను పంపిణీ చేసిన ప్రజాబంధువు భీమయ్య అని, ఆయన చేసిన ప్రజాసేవలు మరే నాయకుడు చేయలేనంతగా చిరస్మరణీయంగా నిలిచిపోయాయని



మహేందర్ రెడ్డి అభివర్ణించారు. అనంతరం దౌలాపూర్ సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ తమ తాత భీమయ్య ఆశయాలు, ఆయన సిద్ధాంతాలే తనకు ఆదర్శమని, ఆయన వేసిన బాటలోనే నడుస్తూ దౌలాపూర్ గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ.. భీమయ్య ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గం రాజేశం, గజ్వేల్ టౌన్ సెక్రెటరీ కృష్ణ, నియోజకవర్గ ఇంచార్జ్ బాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మాధవి నారాయణ, పుల్లయ్య, గొల్ల పెద్దలు, వార్డు నంబర్ ఆకారం నర్సింలు గ్రామ ప్రజలు, హమాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్య
## సేవల నాణ్యతను మెరుగుపరచాలి



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
**వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరు కావాలి**
**సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**
**--పెద్దపల్లి, ఆగస్టు-11**
**(వుదయం ప్రతినిధి)**

సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణ, వైద్య సేవలు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వైద్యులు, ఇతర సిబ్బంది సమయపాలనపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రతి వైద్యుడు, సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరై, తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రోగులు, వారి సహాయకులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందేలా ఆసుపత్రి ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు .ఈ సమీక్ష సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి బోనాలు



**తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ...**
**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**
**జగిత్యాల ఆగస్టు 11**
**(వుదయం ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ కళాకారుల బోనాల జాతర వర్కింగ్ కమిటీ ఆధ్వర్యంలో జగిత్యాల మినీ స్టేడియం నుండి పోచమ్మ వాడలో పోచమ్మ తల్లికి ఆలయం వరకు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి బోనాల సమర్పణ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టగా ఇట్టి కార్యక్రమానికి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేశారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య సీనియర్ నాయకులు బండ శంకర్ కౌన్సిలర్ లు అరవ లక్ష్మీ దయల చంద్రకళ జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ కళాకారుల బోనాల జాతర వర్కింగ్ కమిటీ సభ్యులు మల్లిక్ తేజ సీనియర్ కళా ప్రతినిధులు కళాశ్రీ గుండేటి రాజు ఎలిగేటి రాజేంద్రప్రసాద్ గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్ అభి కొమరవెల్లి చిరంజీవి పిఎల్ రెడ్డి సునీల్ క్రాంతి దగడు కచ్చు మహేష్ మహేష్ గంగాధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కమిషనర్ను సన్మానించిన టిఆర్ఎస్ యూత్ నాయకులు

**మెట్ పల్లి ఆగస్టు 11**
**(వుదయం విలేకరి)**

మెట్పల్లి పట్టణంలో గల మహాలక్ష్మి అమ్మవారి వనభోజనాలు బోనాల పండుగ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడంతోపాటు పట్టణంలో శానిటేషన్ పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సమర్ధవంతంగా విధులు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ని భారత రాష్ట్ర సమితి పార్టీ యూత్ నాయకులు మొరెపు తేజ కొండ్లెపు శ్యామ్ లు మంగళవారం శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సానిటేషన్ సిబ్బందితో నిరంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ పనితీరు టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# కల్లెడలో ఆగస్టు 23న చెస్ టోర్నమెంట్ పోటీలు 2026

## రూ.72 వేల వరకునగదు బహుమతులు
## పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్



పర్వతగిరి ఆగస్టు 11 ( వుదయం ప్రతినిధి ):చెస్ నెట్‌వర్క్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ( ఆర్ డి ఎఫ్ )సంయుక్త ఆధ్వర్యంలో కల్లెడ చెస్ టోర్నమెంట్ 2026ను ఈ నెల 23వ తేదీ ఆదివారం పర్వతగిరి మండలం కల్లెడలోని ( ఆర్ డి ఎఫ్ )వనిత అచ్యుత పై జూనియర్ కాలేజ్, పర్వతగిరి మండలం, వరంగల్ జిల్లాలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాత వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న బాలురు, బాలికలు పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఎలాంటి ప్రవేశ రుసుము లేదని తెలిపారు. విజేతలకు రూ.72,000/- వరకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందించడంతో పాటు, పాల్గొనే ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ వెల్లడించారు. విద్యార్థుల్లో చెస్‌పై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, వారి నైపుణ్యాలను పరీక్షించుకోవడానికి, పోటీ అనుభవాన్ని సంపాదించడానికి, ఇతర చెస్ క్రీడాకారులతో పరిచయాలు ఏర్పరుచుకోవడానికి ఈ టోర్నమెంట్ ఒక మంచి వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9866092628 నంబర్‌కు వాట్సాప్ ద్వారా సంప్రదించాలని నిర్వాహకులు ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ కోరారు.

# రాఘవ రెడ్డి పేట గ్రామంలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహణ.



భూపాలపల్లి ఆగస్టు 11 వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేటలో సర్పంచ్ వంగ మమత శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. నర్సరీలో పెంచిన మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అనంతరం గ్రామ సర్పంచి వంగ. మమత.శ్రీధర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు పెంచాలని సర్పంచ్ వంగ మమత శ్రీధర్ కోరారు. వనమహోత్సవంలో అందించిన మొక్కలను ఇంటి ఆవరణలో పెంచి, ప్రతి మొక్కను బిడ్డలా చూసుకోవాలని సూచించారు.
గ్రామాన్ని హరిత గ్రామంగా మార్చడమే లక్ష్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పవన్ కారోబరు తిరుపతి గ్రామస్తులు వంగ రాజయ్య, వేణువంక తిరుపతి,వంగ కరుణ, వేణువంక రవీందర్,దూఢపాక రాజయ్య, ముంజల తిరుమల,చిలుక రవీందర్, సమ్మయ్య,సంతోష్,సంపత్,విష్ణు పాల్గొన్నారు.

# ప్రమాద బీమాతో మత్స్యకార కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం.



పరకాల ఆగస్టు 11(వుదయం ప్రతినిధి): నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన కూరాకుల రాణి భర్త స్వర్గీయ సురేందర్ ముదిరాజ్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో, జిల్లా ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ కార్యాలయం ద్వారా మంజూరైన రూ.5 లక్షల ప్రమాద బీమా సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎఫ్‌సీఎస్ ప్రెసిడెంట్ ఆల్లె సంతోష్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ కూరాకుల రమేష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ చిదిరిక రమేష్ ముదిరాజ్, డైరెక్టర్లు చిదిరిక కోటి ముదిరాజ్, వీర్ల శంకర్ ముదిరాజ్, కుమారస్వామి ముదిరాజ్, కుల పెద్దమనుషులు వీర్ల శ్రీమాన్ ముదిరాజ్, ఆల్లె రమేష్ ముదిరాజ్, పురుషోత్తం ముదిరాజ్ సమక్షంలో బీమా మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్‌సీఎస్ ప్రెసిడెంట్ ఆల్లె సంతోష్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో జిల్లా ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ కార్యాలయం ద్వారా అందిన రూ.5 లక్షల బీమా సాయం ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తుందని అన్నారు. కుటుంబ సభ్యుల తరఫున సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అయోధ్య విరాళాల పై నిగ్గు తేల్చాలి

## విరాళాల, కానుకల చోరీ దోషులను కఠినంగా శిక్షించాలి
## తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు.



తొర్రూరు ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి ):కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రామాలయం పేరిట కోట్లాది రూపాయలు అక్రమ మార్గం పట్టించారని, బంగారం, టన్నులకొద్దీ వెండిని మాయం చేశారని, దేశవ్యాపితంగా రామభక్తులు ఆందోళన చెందుతున్న, నోరు మెదపని ప్రధాని బాధ్యత వహించాలని తమ్మెర విశ్వేశ్వరరావు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ఈనెల ఆరో తేదీ నుంచి 14 వ తారీకు వరకు గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారంచేసి, సెప్టెంబరు ఒకటో తారీకు నాడు చలో ఢిల్లీ కార్యక్రమాలని విజయవంతం చేయడంలో భాగంగా, నిన్న, ఈరోజు తొర్రూరు మండలంలోని గ్రామాలలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు కొన సాగుతున్న సందర్భంలో, ముగింపుగా ఈ రోజు తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్రాల్లో ఉన్న బిజెపి ప్రభుత్వం నీట్ పేపరు లీకు మీద, వేలాది మంది విద్యార్థులు ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసిన సందర్భంలో, భాష్పవాయు గోళాలు, లాఠీ చార్జీలు చేసి చాలామంది విద్యార్థులను గాయపడిన సంఘటన మర్చిపోకముందే, జార్ఖండ్లోని ప్రభుత్వ నియామక పత్రాల పేపరుకూడా లీకు కావడం, అధికారంలో ఉన్న ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని అన్నారు. అలాగే వ్యవసాయ రంగాన్ని కుదేలు చేయడం కోసం, ఎన్నో సంవత్సరాలు పోరాడి, ఎంతోమంది కార్మికుల ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ, నాలుగు లేబర్ కోర్టులను తీసుకొని వచ్చి, కార్మిక వర్గం మీద ఉక్కు పాదం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ,లేబర్ కోర్టులను వెంటనే రద్దు చేయాలని ,మరొక్కసారి రైతు చట్టాలని ముందుకు తీసుకొని వస్తే తీవ్ర ప్రతిఘటన రైతుల ద్వారా ఉంటుందని హెచ్చరించారు. అలాగే రాష్ట్రంలో కూడా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఎన్నికల ముందర ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కూడా, విఫలం చెందిందని అన్నారు .ముఖ్యంగా తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో విశ్రాంత ఉద్యోగస్తుల కొరకు ఏ.టి.ఓ ఆఫీసు ఏర్పాటు, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడం, 100 పడకల ఆసుపత్రి సత్వర నిర్మాణం చేయడంలో స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇప్పటికైనా ఈ రెవెన్యూ డివిజన్ అభివృద్ధిలో ముందు ఉండాలని కోరుకుంటూ, రోడ్డుకి రెండు పక్కల నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి, మురికి నీరు వెళ్లే మార్గం లేక షాపుల ముందర నీరు నిలువ ఉండి, మురుగువాసనతో రోగాలు వచ్చే పరిస్థితి దాపురించిందని, ఇప్పటికైనా స్థానిక మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకొని మురుగునీరు వెళ్లే ప్రయత్నం చేసి, డ్రైనేజీ వ్యవస్థను పటిష్టపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు ఓమా బిక్షపతి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బందు మహేందర్, తొర్రూరు పట్టణ కార్యదర్శి ముద్దర బోయిన వెంకన్న, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మను, పేర బోయిన కిరణ, హమాలీ నాయకులు నాయకులు సూరబోయిన వీరన్న, పసలాది యాకయ్య, మంగళంపల్లి చంద్రయ్య, దాసరి కృష్ణమూర్తి, వెలిశాల ప్రభాకరు తదితరులు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ కు బాయ్ బాయ్ వెలుగులు నింపిన -- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



రాయపర్తి, ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి): మండలం మైలారం గ్రామంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేసే దిశగా కీలక పాత్ర గా మైలారం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రూ.9 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన టౌన్ ఫీడర్‌ను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి టౌన్ ఫీడర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేకు విద్యుత్ శాఖ డీఈ, ఏఈ, సబ్ ఇంజనీర్లు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. మైలారం గ్రామానికి ప్రత్యేకంగా టౌన్ ఫీడర్ అందుబాటులోకి రావడంతో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు, తరచూ ఎదురయ్యే విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యుత్ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నూతన టౌన్ ఫీడర్ అందుబాటులోకి రావడంతో మైలారం గ్రామ ప్రజల దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభించనుండటంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేక ఫీడర్ ద్వారా గ్రామానికి విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా ఉండటంతో పాటు, రైతులు, గృహ వినియోగదారులకు కూడా ప్రయోజనం చేకూరుతుందని అధికారులు తెలిపారు. మైలారం గ్రామ విద్యుత్ సరఫరాలో నూతన టౌన్ ఫీడర్ కీలక మార్పుకు నాంది పలుకుతుందని ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు హమ్య నాయక్, సర్పంచ్ చిర్ర వేణు ,విద్యుత్ శాఖ డీఈ, ఏఈ, సబ్ ఇంజనీర్, లైన్మెన్లు, విద్యుత్ శాఖ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలుజగన్నాథపల్లిలో ప్రభుత్వ స్థలాల గుర్తింపు.. భవనానికి స్థలం కేటాయింపు



రాయపర్తి ఆగస్టు 11(వుదయం ప్రతినిధి ): ప్రభుత్వ భూములను ఆక్రమించడం, అక్రమంగా విక్రయించడం లేదా కొనుగోలు చేయడం, ప్రభుత్వ స్థలాల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్యా నేరమని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా రాయపర్తి మండలం జగన్నాథపల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. గ్రామంలో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతుండటంతో అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతున్న నేపథ్యంలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన స్థలాలను గుర్తించి కేటాయించాలని గ్రామ సర్పంచ్ బద్దం సుగుణమ్మ తహసీల్దార్ శ్రీనివాస్ కోరారు. దీంతో తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంధ్యారాణి, ల్యాండ్ సర్వేయర్ శిరీష, గ్రామ పంచాయతీ అధికారి మహేందర్, గ్రామ ఊరా రాధిక, సర్పంచ్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ 238లోని స్థలాన్ని పరిశీలించి, సర్వే రికార్డులను తనిఖీ చేశారు. గ్రామ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు, నాలా భూములు, అసైన్డ్ భూములకు సంబంధించిన వివరాలను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఖా భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలానికి క్షేత్రస్థాయిలో సరిహద్దులను నిర్ణయించారు. సదరు స్థలం ఎలాంటి వివాదాల్లో లేదని, విలేజ్ ఆర్గనైజేషన్ (ఖా) భవన నిర్మాణానికి అనుకూలంగా ఉందని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్ పరిశీలన అనంతరం నివేదికను సర్పంచ్‌కు అందజేశారు. ప్రభుత్వ భూములను గుర్తించి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించే ప్రక్రియలో భాగంగా ఈ సర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమించినా, అక్రమంగా అమ్మినా లేదా కొనుగోలు చేసినా, అలాగే ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను గుర్తించి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు స్థలాలను కేటాయించేందుకు సహకరించిన తహసీల్దార్, రెవెన్యూ అధికారులు, సర్వేయర్, గ్రామ పంచాయతీ అధికారులకు సర్పంచ్ బద్దం సుగుణమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, రెవెన్యూ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం గ్రామంలో నూతన బస్టాండ్ అటవీ ప్రాంతంలోనే నిర్మించాలి

## 9 మంది వార్డు సభ్యులు, 500 మంది స్థానికుల మద్దతుతో జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి

మహాదేవపూర్: ఆగస్టు 11(వుదయం ప్రతినిధి):మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో నూతన బస్టాండ్ నిర్మాణాన్ని అటవీ ప్రాంతంలోని హనుమాన్ ఆలయం ముందు ఉన్న సర్వే నెం.129 లోనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు కాళేశ్వరం గ్రామపంచాయతీ 9వ వార్డు సభ్యుడు సయ్యద్ ఇమ్రాన్ తోపాటు స్థానికులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ప్రతి పుష్కరానికి అటవీ ప్రాంతంలోని హనుమాన్ ఆలయం ముందు ఉన్న సర్వే నెం. 129 లోనే తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేస్తున్నారని అదే స్థలంలో శాశ్వత బస్టాండ్ నిర్మించాలని బస్టాండ్ ఏర్పాటు చేస్తే కాళేశ్వరంను అనుకొని ఉన్న కొన్ని గ్రామాలకు, కాళేశ్వరంలోని కొన్ని వార్డులకు సౌకర్యంగా ఉంటుందని, గ్రామ విస్తీర్ణం పెరిగి అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గ్రామంలోని 500 మందికి పైగా ప్రజలు సంతకాలు చేసి మద్దతు తెలిపారు అని పరోక్షంగా ఇంకా చాలా మంది మద్దతు ఉందని చెప్పారు. గ్రామ పాలకవర్గంలోని 12 మంది వార్డు సభ్యులలో 9 మంది వార్డు సభ్యులు బస్టాండ్ నిర్మాణం అటవీ ప్రాంతంలోనే జరపాలని సంతకాలు చేశారని వివరించారు. గ్రామంలోని సాకి కుంట చెరువుకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలని కోరారు.
హైడ్రా మాదిరిగా చెరువులను కాపాడటం మంచి నిర్ణయమని, కాళేశ్వరం సాకి కుంట చెరువు కూడా కబ్జాకు గురికాకుండా చూడాలని, చెరువులో నీరు నిండు కుండలా ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చెరువు కింది భాగంలో గతంలో కాళేశ్వరం యువకులు క్రీడలు ఆడేవారని, ఇప్పుడు క్రీడా స్థలం లేకుండా పోయిందని,ఆ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆడప సంతోష్, మబ్బు సాయి కిరణ్, తోట చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ వినతిని స్వీకరించి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

# అన్నారం గ్రామం లో గ్రామ సభ నిర్వహణ



పర్వతగిరి , ఆగష్టు 11 ( వుదయం ప్రతినిధి ):
పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామం లో గ్రామ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ కార్యదర్శి నిమ్మల రాజు జి పి ఓ రాజు కారోబార్ గుండ యాకయ్య వీరి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షం లో గ్రామ సభ నిర్వహించారు గ్రామ ప్రజలు ఒక్కొక్కరు గా లేచి నిలబడి సాగు నీరు త్రాగు నీరు రోడ్లు మురికి కాలువలు డ్రైనేజిలు పారిశుద్ధ్యం విద్యుత్ విద్య వైద్యం వీటి సమస్యల గురించి గ్రామ సర్పంచ్ కు వివిధ శాఖల సమస్యల గురించి తెలియపరచడం జరిగింది ఇట్టి విషయం గురించి అన్నారం గ్రామ సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ సానుకూలంగా స్పందించి గ్రామ ప్రజలు వివిధ సమస్యల గురించి నాకు తెలియపరిచారు మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తాను అని అన్నారం గ్రామ సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ గ్రామ సభలో గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

# కాళేశ్వరంలో లాడ్జీల తనిఖీలు ఓనర్లతో అవగాహన సమావేశం



మహాదేవపూర్: ఆగస్టు 11(వుదయం ప్రతినిధి):
మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో మంగళవారం క్యాషియో ప్రోగ్రాంలో భాగంగా గ్రామంలోని లాడ్జీలను పోలీసు అధికారులు తనిఖీలు చేశారు. మహాదేవపూర్ సిఐ ఎన్. వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై తమాషారెడ్డి, పోలీస్ సిబ్బందితో కలిసి లాడ్జీలను పరిశీలించి అనంతరం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో లాడ్జి ఓనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లాడ్జి నిర్వహణకు సంబంధించిన అనుమతి పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్ని అనుమతులతోనే లాడ్జిని నడపాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా లాడ్జీలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఎస్సై సాంబమూర్తి,పలిమెల ఎస్సై సాయి శశాంక్, ఎస్సై 2 భగవత్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరకాలకు 16న వస్తున్న సీఎం.. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి..

## విద్యార్థుల సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలి:
## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్.




పరకాల ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి): ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరకాల పట్టణానికి రానున్న నేపథ్యంలో, పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల ప్రాంత విద్యార్థులు విద్యకు సంబంధించిన అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఉన్నత విద్యకు అవసరమైన సంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ ప్రధానంగా పరకాలలో నర్సింగ్, మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, పరకాల మరియు ఆత్మకూర్ ఎస్సీ సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు స్థలాలు కేటాయించి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేసింది. అలాగే పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరిపడా టాయిలెట్లు, బాత్రూమ్‌లు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని కోరింది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించాలని కళ్యాణ్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పరకాల పర్యటన సందర్భంగా విద్యార్థుల సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వడంతో పాటు, వాటి పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయించాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్, జిల్లా కమిటీ సభ్యుడు సన్నీ, పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్యదర్శి రేవంత్, వినయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుమేళాలో ఎస్ఆర్ యూనివర్సిటీ స్టాల్స్ తో ప్రత్యేక ఆకర్షణ



హసన్ పర్తి ఆగష్టు11 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కాళోజీ కళాక్షేత్రంలో నిన్న నిర్వహించిన జిల్లా స్థాయి రైతు మేళా--2026లో ఎస్ఆర్ యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేసిన స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లు, సందర్శించి స్టాల్స్ లను పరిశీలించారు. స్టాల్‌లో ఎస్. ఆర్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు తడి, మెట్ట, ఉద్యాన భూములకు సమగ్ర వ్యవసాయ విధానాల లైవ్ మోడల్స్, వర్మీకంపోస్ట్, సహజ వ్యవసాయ ఉత్పత్తులు, నేల తేమ సంరక్షణ, పాలీ మల్చింగ్, ఫార్మ్ పాండ్, వ్యవసాయ మార్కెటింగ్ క్యూఆర్ కోడ్‌లు, సమగ్ర కలుపు యాజమాన్యం, ప్రయోజనకర--హానికర కీటకాల నమూనాలను ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది.. రైతుల సందేహాలకు విద్యార్థులు సమాధానాలు అందించి, తక్కువ ఖర్చుతో సుస్థిర వ్యవసాయం, ప్రకృతి వనరుల సంరక్షణ పై అవగాహన కల్పించారు. ఎస్ఆర్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ జి భూపాల్ రాజ్ నాయకత్వంలో జి భార్గవి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి అనురాధ సహకారంతో స్టాల్ లో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఎస్అర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు బి. సాయి కీర్తి, ఎం. ధన్య, టి. ఆకాంక్ష, జె. అక్షిత, ఎ. ప్రణీత, బి. అర్పిత, వి. మేఘన, సనా, టి. హన్సిక, ఎన్. సాయి సింధు, ఎం. స్పందన, జి. కుసుమ శ్రీ. లు యి స్టాల్ ను నిర్వహించారు.

# ఘనంగా చిన్న జీయర్ స్వామి 71 పుట్టిన రోజు వేడుకలు నిర్వహణ.



భూపాలపల్లి ఆగస్టు 11 వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో హిందూ బంధువుల హైందవ శక్తి ఆధ్వర్యంలో చిన్న జీయర్ స్వామీజీ 70వ పుట్టినరోజు పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 1000 యొక్క కలశ పూజ నిర్వహించడం జరిగింది. ఈ ఈ సందర్భంగా టేకుమట్ల మండలానికి వచ్చినటువంటి కలశానికి హనుమాన్ గుడిలో పూజారి శ్రీనివాస్ పూజ కార్యక్రమాలు నిర్వహించిభక్తుల దర్శనార్థం ఊరేగింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు. పూజారి శ్రీనివాస్ సుదర్శన్ గుండా. వెంకటేశ్వర్లు దంపతులు .మహేందర్ బి వెంకటేశ్వర్లు పూర్ణచందర్ రంజిత్ .విజయ్ . రాజేశ్వరరావు.లక్ష్మి .కవిత రజిత .జ్యోతి .జమున. లత .మరియు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అని తెలియజేశారు.

# విద్యార్థులకు స్టూడెంట్ డైరీల పంపిణీ



హసన్ పర్తి ఆగష్టు11 (వుదయం ప్రతినిధి): విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో స్థానిక నివాసి, చింతగట్టు పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా పని చేస్తున్న కలవూరి పద్మ భీమారం ఉన్నత పాఠశాలలోని సుమారు 160 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో స్టూడెంట్ డైరీలను పంపిణీ చేశారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో కలవూరి పద్మ విద్యార్థులకు డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు డైరీలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రోజు ప్రతి పీరియడ్‌లో బోధించిన పాఠ్యాంశాలు, క్లాస్‌వర్క్, హోంవర్క్ తదితర వివరాలను డైరీలో నమోదు చేసుకోవాలని, వాటిని తల్లిదండ్రులకు చూపించి వారి సంతకం తీసుకొని తరగతి ఉపాధ్యాయులకు చూపించాలని తెలిపారు. విద్యార్థులకు సేవ చేయడం ఎంతో తృప్తినిస్తుందని కలవూరి పద్మ పేర్కొన్నారు. విద్యార్థులు డైరీలను కేవలం రికార్డు కోసం కాకుండా, తమ రోజు వారీ చదువును క్రమబద్ధీకరించుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ వహించి క్రమశిక్షణతో విద్యనభ్యసించి, జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కోసం తన సొంత ఖర్చులతో స్టూడెంట్ డైరీలను అందించిన కలవూరి పద్మకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు చేరాలు శ్రీధర్, రాణి, సంయుక్త, దేవి, సరోజ, అంజనీ దేవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

కాజీపేట్ ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి): ప్రపంచంలోనే మత సామరస్యానికి, సమైక్యతకు కాజీపేటలోని హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ దర్గా ప్రసిద్ధి చెందిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ దర్గాను దర్గా పీఠాధిపతి జనాబ్ (సయ్యద్ గులాం అఫ్జల్ బియాబాని) ఖుస్రూ పాషాతో కలిసి దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఉర్సు ఉత్సవాలలో అన్ని మతాల వారు పాల్గొనడం సర్వమత ఐక్యతకు నిదర్శనం అని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజలంతా సోదరాబావంతో కలిసి మెలిసి ఉండేందుకు ఈ ఉర్సు ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.

కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండే కాకుండా విదేశాల నుండి కూడా భక్తులు రావడం దర్గా విశిష్టతకు నిదర్శనం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, మాజీ కార్పొరేటర్ అబుబక్కర్ 48 డివిజన్ నాయకులు పి శ్రీనివాస్ యాదవ్ కర్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ లో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్

హసన్ పర్తి, ఆగస్టు11 (వుదయం ప్రతినిధి) : హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట పరిధిలోని డీన్ అకాడమిక్ అఫైర్స్ కార్యాలయం, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢ సైన్స్, వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన బి. టెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ (యస్ఇపి) మూడు ఇంటరాక్టివ్ ప్రాక్టికల్ సెషన్లను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలు కళాశాలలోని ఆడిటోరియం, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, న్యూ సెమినార్ హాల్, మెకానికల్ సెమినార్ హాల్ సివిల్ సెమినార్ హాల్ అనే ఐదు వేదికలలో జరిగాయి. ఈఎస్ఐపి కార్యక్రమం 2026 ఆగస్టు 11 నుండి 14 వరకు నిర్వహించబడుతుందనీ ప్రిన్సిపాల్ అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ 2014-18 బ్యాచ్ పూర్వ విద్యార్థి మైక్రాన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (హైదరాబాద్) గ్రాఫిక్స్ ఆర్కిటెక్ట్ అయిన కె. హరీశ్వర్ రెడ్డి, ప్రథమ సంవత్సరం నుండి



పరిశ్రమ వరకుమీ ప్రయాణం ఇప్పుడే మొదలవుతుంది" అనే అంశం పై ఒక సెషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. అలాగే, రెండవ అతిథి వక్తగా విచ్చేసిన ఎన్ఐటీ వరంగల్ కెమికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ కె. ఆనంద్ కిషోర్, సార్వత్రిక మానవ విలువలు వ్యక్తి, సమాజం సుస్థిర జీవనం" అనే అంశం పై ప్రసంగించారు. పోరాటం, విజయం సంతోషం అనేవి మన జీవితంలో అంతర్భాగం అని ఈ సందర్భంగా ఆయననొక్కి చెప్పారు.

అతిథిగా విచ్చేసిన మరో అతిథి వక్త, వరంగల్‌కు చెందిన ప్రముఖ మనస్తత్వవేత్త బారుపాటి గోపి, విలువలు, సానుకూల దృక్పథం, ఏకాగ్రత, భయం, ఒత్తిడి నిర్వహణ, సర్దుబాటు, స్వీకరించే గుణం, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, నిబద్ధత, ధైర్యం, పరస్పర సంబంధ నైపుణ్యాలు, సంఘర్షణ నిర్వహణ, వైవిధ్య నిర్వహణ, మానసిక స్థితి నిర్వహణ, ఆకాంక్షల నిర్వహణ, తల్లిదండ్రుల మాటలను అంగీకరించడం వంటి అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. భయమే అతి పెద్ద శత్రువు అని వ్యాఖ్యలు సర్వసాధారణం, కానీ మన జీవిత సృష్టి చాలా అందమైనదినీ ప్రతి రోజూ ఉత్తమమైన రోజు ఉందని నిర్ధారించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ, విద్యార్థి భవిష్యత్ కెరీర్‌కు ఉత్తమమైన విధానాలను ఆచరించి, అమలు చేయాలని సూచించారు.

# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిస్పాక్షికంగా సేవలు అందించాలి

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

భూపాలపల్లి: ఆగస్టు 11(వుదయం విలేకరి) ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిస్పాక్షికంగా సేవలు అందించాలి అని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు.భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, వార్షిక తనిఖీల్లో భాగంగా కొయ్యూరు పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ కి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్పీ మొక్క నాటారు.అదేక్రమంలో పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాద కేసులకు సంబంధించిన వాహనాల స్థితిగతులు, వాటి పరిష్కార పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.రిసెప్షన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడిన అయన పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌లో నమోదైన పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని



సూచించారు. దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ కేసు రికార్డులను అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.స్టేషన్ రికార్డుల నిర్వహణ, కేసు రికార్డుల నవీకరణ, సిబ్బంది విధి నిర్వహణను పరిశీలించి అన్ని రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రౌడీ షీటర్లపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించి, వారిపై నిరంతరం నిఘా కొనసాగించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడికి స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసాన్ని మరింత పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ వార్షిక తనిఖీల్లో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, కాటారం సీఐ నాగార్జున రావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# కాలం తెచ్చిన కరువు కాదు రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు

## చలివాగు నీటిని విడుదల చేయాలి, పంటలను ఆదుకోవాలి, రైతులను కాపాడుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

భూపాలపల్లి: ఆగస్టు 11(వుదయం విలేకరి):రైతుల పాలిట వచ్చింది కాలం తెచ్చిన కరువు కాదు రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు మంగళవారం రేగొండ మండలం,చెన్నపూర్ ఇ రోడ్డు జాతీయ రహదారి పై రైతులు చలివాగు ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేయాలని చేస్తున్న రైతు ధర్నా కార్యక్రమంలో రైతులకు





సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారితో పాటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం శాయంపేట మండలం, జోగంపల్లి గ్రామంలోని చలివాగు ప్రాజెక్ట్ తోపాటు పంపుహౌస్ లను సందర్శించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపాటు రైతులు మాట్లాడుతూ చలివాగు ప్రాజెక్ట్ తూములు లేపి నీళ్లు వదిలి, ఆయకట్టు ప్రాంత పంట పొలాలకు నీళ్లు ఇయ్యాలని చెప్పి, దాదాపుగా మేము 15, 20 రోజుల నుంచి అడుగుతున్న ఈ ప్రభుత్వానికి చలనం లేదు. చీమ కుట్టినట్టు కూడా అయితలేదు. ఇక్కడి నుంచి మోటార్ల వేసి పైకి నీళ్లు తీసుకుపోతున్నారు, మా పంట పొలాలకు నీళ్లు ఇస్తలేరు కాబట్టి మా రైతులందరూ కూడా ఈరోజు తీవ్రమైనట్టువంటి మనోవేదనలో ఉన్నారు.రైతన్నలు నార్లు పోసి 45 రోజులు అయ్యింది, నార్లు పెరిగి ఉన్నాయి.నీళ్లు ఇస్తే నాటేసుకోవాలి. కానీ ఈ ప్రభుత్వం నీళు ఇవ్వకుండా మీనవేషాలు లెక్కిస్తున్నారు కాబట్టి ఈరోజు చివరిగా ప్రభుత్వానికి హెచ్చరిక చేయడం కొరకు ఈ రాస్తారోకో చేశాం.ఇది ఇంతటితో ఆగదు. తక్షణమే గనక స్థానిక శాసన సభ్యుడు 24 గంటల లోపు నీళ్లు గనక వదలకపోతే, ఎమ్మెల్యే గ్రామాలకు వస్తే నిలదీస్తాం,అని ఎక్కడికక్కడ నడవకుండా చేస్తాం అని ఈరోజు రైతులు హెచ్చరిక చేస్తున్నారు అని అన్నారు కాబట్టి, వాళ్ళ డిమాండ్ ప్రకారం తక్షణమే నీళ్లు ఇయ్యాలి,

పంట పొలాలకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలి. ప్రభుత్వం ద్వంద విధానాలు అవలంబిస్తున్నది. స్టేషన్ ఘన్పూర్ నియోజక వర్గానికి వారు అక్కడ రైతులకు అఫీషియల్‌గా పంటలు ఇస్తారు, ఇక్కడనేమో మా రైతుల పంట పొలాలు ఎండగోడుతున్నారు, ఇది ఏం ధర్మం, ఇది ఏమి న్యాయం అని చెప్పి రైతులు ప్రశ్నిస్తున్నారు.అన్నారు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే,ఖచ్చితంగా 9 పంపులను ఆన్ చేయాలి,9 పంపులు నడిపియ్యాలి,పంట పొలాలకు నీళ్లు



ఇయ్యాలి,అందరికీ నీళ్లు ఇయ్యాలి అని కోరుకుంటున్నాం అన్నారు మేము రైతులం మా పంట పొలాలు పండాలే,పక్కోలది కూడా పండాలని కోరుకుంటాం అని తెలిపారు కానీ ప్రస్తుతం 5 లేదా 6 పంపులు మాత్రమే నడుస్తున్నాయి, ఎందుకు అంటే రిపేర్ అని ఒకసారి, ఎలక్ట్రిసిటీ ప్రాబ్లం అని కారణాలు చెప్తున్నారు.9 పంపులు నడిస్తే నెలకు 6 టీఎంసిల నీళ్లు పంపింగ్ అవుతాయి అంటే 6 నెలలకు 36 టీఎంసిలు నీళ్ళు పంపింగు జరిగితే గనక ఎక్కడ కూడా పంట పొలం ఎండదు, తాగునీటి సమస్య రాదు.కాబట్టి ఇవన్నీ కూడా చేయాలని చెప్పి ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.చేయకపోతే ఇయ్యాల ఈ ఒక్క రాస్తారోకో తో ఆగదు. ఈ కార్యక్రమం రేపు ఉంటది, ఎల్లుండి ఉంటది. ఖచ్చితంగా ఈ ప్రభుత్వం దిగి వచ్చే వరకు మా కార్యక్రమం ఉంటది. రైతులను ఏడిపించిన పాలకులు కాలగర్భంలో కలిసిపోయారు. రైతు ఏడిచిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన ముందు పడదు. ఇప్పటికే రైతులు ఏడుస్తున్నారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు, రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని ఏద్దేవా చేశారు అని చెప్పి రైతులు గగ్గోలు పెడుతున్నారు. రేవంత్ రెడ్డి నువ్వు ఏదో కొంగ జపం చేసినట్టు, ఇప్పుడు ఏదో వాన కావాలని యాగాలు చేస్తే వానలు పడవు. గోదావరి పోతుంటే చూస్తున్నావ్, కృష్ణా ప్రవహిస్తుంటే చూస్తున్నావ్, పంట పొలాలు ఎండిపోతుంటే చూస్తున్నావ్. ఇకనైన ఇప్పటికైనా ప్రభుత్వం మరి సరియైనటువంటి విధానాలు అవలంబించి, పంపులు ఆన్ చేయాలి అని డిమాండ్ చేశారు.

# కేసుల పరిష్కారం లో రాజీ మధ్యవర్తిత్వం ఉత్తమమైనది



భూపాలపల్లి:ఆగస్టు 11(వుదయం విలేకరి)కేసుల పరిష్కారం లో రాజీ మధ్యవర్తిత్వం ఉత్తమమైనది అని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ఉపయోగించి టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ లో న్యాయ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్ మాట్లాడుతూ సమస్యలు తలెత్తినప్పుడు, ఇదివరకే నమోదైన కేసుల్లో రాజీ, మధ్యవర్తిత్వం ఉత్తమమైనది అని తెలిపారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. అక్షయ, సూపరింటెండెంట్, రఘురామ్ లు మాట్లాడుతూ మీడియేషన్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలన్నారు.అనంతరం అంకుశపురం, టేకుమట్ల, చిట్యాల గ్రామాల్లో న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అమూల్య, అంకుశపురం సర్పంచ్ తోట సాగర్, స్థానిక నాయకులు పోతనవేణి ఐలయ్య, బొల్లపెల్లి శ్రీనివాస్,ఘౌటం నవీన్, మారాపెల్లి మల్లేష్, ఎలుకటి రాజయ్య, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది దేవేందర్, కే.మహిత, రమ్య,అలేఖ్య, కే. వెంకటేష్, ఎమ్. రాజ్ కుమార్, గౌతమి, మీడియేటర్ అంబాల ఆనందం, పారా లీగల్ వాలంటీర్స్ రమేష్, తిరుపతి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కాంగ్రెస్ ఎస్సీ విభాగం కో ఆర్డినేటర్ ను కలిసిన రాజభద్రయ్య



హసన్ పర్తి ఆగష్టు11 (వుదయం ప్రతినిధి): జాతీయ కాంగ్రెస్ ఎస్సీ విభాగం కో ఆర్డినేటర్ సిద్దార్థ పీతాంభరం ను టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య మంగళవారం ఆదిలాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దార్థ పీతాంబరంకు రాజభద్రయ్య పూల బోకే అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజ భద్రయ్య తాను గత 34 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ, ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేశానని, తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇచ్చుటకు సహకరించగలరని సిద్దార్థ పీతాంబరం ను కోరారు. సిద్దార్థ పీతాంబరం ను కలిసిన వారిలో టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి హెచ్ ఆర్ మోహన్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీహరి, టీపీసీసీ వైస్ చైర్మన్ చుక్క శ్రీనివాస్, ఆదిలాబాద్ ఇన్చార్జ్ సమతా సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# కీ. శే చిన్నపెల్లి కమలమ్మ భౌతిక దేహానికి నివాళులు

## మాజీ ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్.
## దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్.
## అంబేద్కర్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత జంగిలి బాబు.

పర్వతగిరి , ఆగష్టు 11 ( వుదయం ప్రతినిధి ): పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు చిన్నపెల్లి దేవేందర్ మాతృమూర్తి చిన్నపెల్లి కమలమ్మ, సోమవారం సాయంత్రం అనారోగ్యంతో స్వర్గస్తులైన విషయం తెలుసుకొని మంగళవారం వారి ఇంటికి వెళ్లి కమలమ్మ భౌతిక దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన పర్వతగిరి మండల సీనియర్ నాయకులు

ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్. దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్. అంబేద్కర్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత జంగిలి బాబు. జిల్లా కార్యదర్శి మాసానీ యాకూబ్. సీనియర్ నాయకులు వడ్లకొండ శ్రీనివాస్.సీనియర్ నాయకులు జిల్లా కనకయ్య. పట్టణ అధ్యక్షులు మెరుగు



వెంకన్న. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి జిల్లా ధర్మయ్య. మాజీ సర్పంచ్ రాపాక రేణుక నాగయ్య. సీనియర్ నాయకులు చిన్నపాక వెంకటయ్య. తాటికాయల నరసయ్య. సీనియర్ నాయకులు జీడి వల్ రాజు. సీనియర్ నాయకులు బొట్ల మధు. సోషల్ మీడియా అధ్యక్షులు బొట్ల భాస్కర్. రావుర్ రవి. వల్లందాస్ కుమార్. కందికట్ల సమ్మయ్య. తధితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ...

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి ఆగస్టు 11 (వుదయం విలేకరి) మెట్పల్లి మండలంలోని వేంపేట మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన మౌలిక వసతులు తాగునీరు పారిశుధ్యం తరగతి గదుల పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడి చదువు పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు మొగిలిపేట పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే సంజయ్ పరిశీలించారు భోజనం నాణ్యత పరిశుభ్రత వంట సామాగ్రి తదితర అంశాలను పరిశీలించారు విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన పరిశుభ్రమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు పాఠశాలలో మెరుగైన వస్తువులు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు విద్యార్థుల భవిష్యత్తుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు ఈ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులతో కలిసి తిరంగా ర్యాలీ నిర్వహించిన బిజెపి నేతలు...

కోరుట్ల ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి) భారత ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన హార్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన కోరుట్ల పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో కలిసి పట్టణంలో భారీ జాతీయ పతాకంతో తిరంగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు స్వీటీ అనూప్ రావు లు విచ్చేసి మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతదేశంలో ప్రతి ఒక్కరూ కుల మత తేడా లేకుండా స్వతంత్ర దినాన్ని జరుపుకోవాలని ఈ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలో విద్యార్థులతో కలిసి ఇట్టి తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ప్రతి ఒక్కరూ కూడా స్వతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని కోరారు అనంతరం పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మతసామరస్యంగా జరుపుకునే పండుగ స్వతంత్ర దినోత్సవం అని చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగ ఈ స్వాతంత్ర దినోత్సవం అని ఇట్టి తిరంగా ర్యాలీ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులను తీసుకువచ్చిన పాఠశాల యాజమాన్యానికి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఇందూరి తిరుమల వాసు జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి కృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్ చెట్లపల్లి సాగర్ గందె నవీన్



మాజీ కౌన్సిలర్ పెండం గణేష్ ఓం ప్రకాష్ బాల్క ప్రేమ్ సాగర్ కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లేష్ రెడ్డి అధ్యక్షులు దమ్మ సంతోష్ బిజెపి సీనియర్ నాయకులు పోతుగంటి నారాయణరెడ్డి శ్రీనివాస్ తాళ్లపల్లి శ్రీనివాస్ నేమూరు విజయ్ ఉరుమడ్ల చరణ్ ఉరుమడ్ల బ్రహ్మం గుంటుక నాగరాజు ఈర్నాల స్వామి నార వేణి విజయ్ అల్లుకోరు గోపి బిజెపి కోరుట్ల మండల అధ్యక్షులు పంచరి విజయ్ జనరల్ సెక్రటరీ విట్టల్ రాజేందర్ కిషన్ మోర్చా అధ్యక్షులు ఏలేటి రాజు భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి రాజు అల్లికోరు గోపి అంబల్ల సుదర్శన్ అన్నేల సురేష్ బొల్లపల్లి రాహుల్ ద్యావనపల్లి శరత్ గడ్డం రాజు యువమోర్చా నాయకులు దామ శ్రావణ్ తైదాల ప్రశాంత్ వాసం లోకేష్ కొండ నవీన్ పల్లె రాజేందర్ కొక్కుల బలరాం పందిల్ల లోకేష్ గుద్దేటి మనోజ్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్

## జగిత్యాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తా... ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల శ్రీభక్త మార్కండేయ ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 5లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు మంగళవారం భూమిపూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య

అంతకుముందు ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని కుల సంఘాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగిందని మార్కండేయ ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని రాజకీయాల్లోకి రాకముందే పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో



ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ వీరబత్తిని శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్ కౌన్సిలర్ లు పవిత్ర మహేష్ సాయి కిరణ్ వేముల శ్రీనివాస్ మార్కండేయ దేవాలయ అధ్యక్షులు భోగ గంగాధర్ కార్యవర్గ సభ్యులు సంఘం సభ్యులు నాయకులు క్యాదసు నాగయ్య నక్కల రవీందర్ రెడ్డి వినోద్ కుసరి అనిల్ దుమల రాజ్ కుమార్ మహేందర్ శ్రవణ్ పంబాల రాము కూతురు శేఖర్ దాసరి ప్రవీణ్ అల్లే గంగ సాగర్ డిఈ మిలింద్ ఏఈ విజయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యువతకు ఉపాధి కల్పించడంలో ప్రత్యేక దృష్టి..

## ఏడాదిలో 2,872 మందికి ఉద్యోగాలు : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**యువతకు నైపుణ్య శిక్షణతో పాటు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం**

**జిల్లాలోని ప్రతి యువతకు ఉపాధి అవకాశాలు అందేలా కార్యాచరణ**



పెద్దపల్లి, ఆగస్టు 11:పెద్దపల్లి జిల్లాలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని , గత ఒక సంవత్సరం కాలంలో వివిధ ప్రభుత్వ శాఖలు, శిక్షణా సంస్థలు, ప్రైవేట్ సంస్థల సమన్వయంతో జిల్లాలో మొత్తం 2,872 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.

యువతలోని నైపుణ్యాలను గుర్తించి, వారికి తగిన శిక్షణ అందించడంతో పాటు, ఉద్యోగ అవకాశాలకు అనుసంధానం చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లా ఉపాధి కార్యాలయం, గూూఖ, +శీ ఖీశ్రీఎ, ఇండియన్ ఆర్మీ--అగ్నివీర్, టాటా లైఫ్ సైన్సెస్ (+తీుఅబశ్రీవం), ఐటీఐ కళాశాల తదితర సంస్థల ద్వారా పెద్ద సంఖ్యలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో 904 మందికి, గూూఖ ద్వారా 979 మందికి, +శీ ఖీశ్రీఎ ద్వారా 17 మందికి, ఇండియన్ ఆర్మీ--అగ్నివీర్ నియామకాల ద్వారా 23 మందికి, టాటా లైఫ్ సైన్సెస్ (+తీుఅబశ్రీవం) ద్వారా 25 మందికి, ఐటీఐ కళాశాల ద్వారా 924 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ సంస్థల సమన్వయంతో మొత్తం 2,872 మంది యువత ఉద్యోగాలు పొందడం జిల్లాలో ఉపాధి కల్పనకు చేపడుతున్న చర్యలకు నిదర్శనమని అన్నారు. యువతకు కేవలం శిక్షణ అందించడం మాత్రమే కాకుండా, శిక్షణ అనంతరం వారికి ఉద్యోగాలు లభించేలా సంబంధిత సంస్థలతో సమన్వయం చేయాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ మేళాలు, క్యాంపస్ నియామకాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, వివిధ నియామక ప్రక్రియల ద్వారా మరిన్ని అవకాశాలను యువతకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. యువతలోని ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణజిల్లాలోని యువత విద్యార్హతలు, నైపుణ్యాలు, ఆసక్తులకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను పొందేలా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ పరిశ్రమలు, సంస్థలు, శిక్షణా కేంద్రాలతో సమన్వయం పెంచి జిల్లాలోనే ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

యువత తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ అందుబాటులో ఉన్న ఉద్యోగ, శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు, విద్యా సంస్థలు, శిక్షణా సంస్థలు, పరిశ్రమలు సమన్వయంతో పనిచేస్తే మరింత పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. జిల్లాలోని ప్రతి యువకుడు, యువతి తమ విద్యార్హతలకు, నైపుణ్యాలకు తగిన ఉద్యోగాన్ని పొందేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఉపాధి కల్పన కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి, జిల్లాలోని యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ కొనసాగిస్తామని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో చొరవ చూపిన జిల్లా ఉపాధి కార్యాలయం, గూూఖ, ఐటీఐ కళాశాల, వివిధ నియామక సంస్థలు, శిక్షణా సంస్థలు మరియు సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. యువతకు ఉపాధి కల్పనలో సాధించిన ఈ ప్రగతిని మరింత ముందుకు తీసుకెళ్లి, పెద్దపల్లి జిల్లాను నైపుణ్యం--ఉపాధి కల్పనలో మరింత ముందంజలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

యువతకు నైపుణ్యాలు, శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలను అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. గత ఒక సంవత్సరం కాలంలో 2,872 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన విధంగానే, భవిష్యత్తులో కూడా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల సమన్వయంతో మరింత మంది యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు చేపడతామని తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో 200 మీటర్ల భారీ త్రివర్ణ పతాకంతో సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ ......

పెద్దపల్లి ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి) ఈరోజు80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా

బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో సుమారు 2,000 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 200 మీటర్ల పొడవైన భారీ త్రివర్ణ పతాకాన్ని విద్యార్థులు చేతబట్టి పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో పట్టణం మార్మోగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి గారు, రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి గారు, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు మీసా అర్జున్ రావు లు హాజరైనారు, ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జాతీయ జెండా భారతదేశ సార్వభౌమత్వానికి, ఐక్యతకు, త్యాగాలకు ప్రతీక అని



అన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఇంత భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల మరియు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు మరియు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, కాసాగోని నిర్మల, కందునూరి కుమార్ ,ఎండీ రఫీక్,మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కొల్లూరి సంతోష్ కుమార్, కోట నాగేశ్వర్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి,మల్కా భాగ్యలక్ష్మి,బండారి లత,పుచ్చకాయల హనుమంత రెడ్డి,రాజన్న పటేల్, ఎల్లేంకి రాజన్న, గుడ్ల వెంకటేష్, వలస సాయి, ఎర్రం సంతోష్ రెడ్డి,వీరగోని కిరణ్, వెంకటేష్ దాసరి, పొన్న శ్రీనివాస్, ఈర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

# టేకు చెట్లను నరికిన వ్యక్తులు...

**5వేల రూపాయల జరిమానా విధించిన పంచాయతీ కార్యదర్శి**



కోరుట్ల ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం సంగం గ్రామంలో గల సంగమేశ్వర ఆలయం వద్ద ఉపాధి హామీ పథకంలో భాగంగా 2014 -2015లో టేకు మొక్కలను నాటారు అట్టి టేకు చెట్లను మంగళవారం కొందరు వడ్డెర కులానికి చెందిన వ్యక్తులు నరికేశారు విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి శేఖర్ తక్షణమే స్పందించి వారికి 5 వేల రూపాయల జరిమానా విధించారు అదేవిధంగా నరికి వేసిన చెట్ల స్థానంలో వెంటనే కొత్త మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆదేశించారు గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు

# షేర్వాల్ టెక్నాలజీతో ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణం...

జగిత్యాల ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మండలం అనంతారం గ్రామంలో గాదె సంధ్య శ్రీనివాస్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంగళవారం పరిశీలించిన జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ షేర్వాల్ టెక్నాలజీ తో అతి తక్కువ ఖర్చు తక్కువ సమయంలో ఇంటి నిర్మాణం చేపట్టడాన్ని పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు హబ్సిపూర్ గ్రామానికి చెందిన యువత సతీష్ విద్యాసాగర్ ల ఆధ్వర్యంలో షేర్వాల్ టెక్నాలజీ తో ఇంటి నిర్మాణం చేపట్టడం అభినందనీయమని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పేదల ప్రజల సొంతింటి కల సాకారం అయ్యిందని 450 ఎస్ ఎఫ్ టి రూఫ్ 650 ఎస్ ఎఫ్ టి తో 5 లక్షల రూపాయలలో ఇంటి నిర్మాణం పూర్తి అయ్యిందని పేద ప్రజలకు అప్పుల భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం షేర్వాల్ టెక్నాలజీ నీ ప్రోత్సహిస్తుందన్నారు డబల్ బెడ్ రూమ్ హాల్ కిచెన్ తో నిర్మాణం చేపట్టడం జరిగిందని భారత దేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకం పగడ్బందీగా



అమలు చేస్తున్నారన్నారు మొదటి విడత 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని 2వ విడత లో 2వేల ఇండ్లు మంజూరు కానున్నాయని ఇందిరమ్మ ఇండ్లు గొప్ప కార్యక్రమం అన్నారు గ్రామ గ్రామాన పండుగ వాతావరణం నెలకొందని అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం కాదు కాబట్టి యువత సొంత ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలన్నారు తక్కువ ఖర్చుతో నిర్మించే ఈ టెక్నాలజీని లబ్ధిదారులు ఆలోచన చేయాలని సూచించారు ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ చైర్మన్ సందీప్ రావు సీనియర్ నాయకులు బాల ముకుందం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి నాయకులు శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు

# దాతల చేయూతతో అక్షయ సేవ... భీమేశ్వర ఆలయం వద్ద 150 మందికి అన్నదానం

వేములవాడ, ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి) : వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర ఆలయం వద్ద మై వేములవాడ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం 150 మంది అన్నార్తులు, పేదలు, భక్తులకు అన్నదానం నిర్వహించారు, ట్రస్ట్ దాతల సహకారంతో గత 1949 రోజులుగా నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు,మంగళవారం



జరిగిన కార్యక్రమానికి చిన్నారి ఐరెడ్డి శిశిర పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు ఐరెడ్డి విజయసింహారెడ్డి--శ్రీలత దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి అన్నదాతలుగా వ్యవహరించారు,అలాగే చిరంజీవి పెరుక యశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా ఆయన తల్లిదండ్రులు మర్రిపల్లి వాస్తవ్యులు దేవయ్య పటేల్--శ్రీలత దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానానికి సహకరించారు, శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు--స్నేహలత, ప్రతాప్--స్వప్న సంపత్, నగుబోతు రవీందర్--జ్యోతి, గణాచారి మఠం శైలజ--సాంబశివు, దేవరాజు ఉమ--బాలచందర్ రాజు, రామడుగు శ్రీలత కుటుంబ సభ్యులు, ప్రజ్ఞ--శరత్ చంద్ర, శిరీష--సాయిచంద్ర, శర్వాణి--రవిచంద్ర దంపతులు, హైదరాబాద్‌కు చెందిన చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ సహకారం అందించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా పేదలు, అన్నార్తులకు ఒకపూట అన్నదానం నిర్వహించాలనుకునే దాతలు ట్రస్ట్ సభ్యులను లేదా 9246939388 నంబర్‌ను సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు మధు, మహేష్ కోరారు,ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, నంది సాయికుమార్, పొలాస రాజేందర్, పసుల శ్రీధర్, గొట్టం శ్రీనివాస్, ముంజ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఆరోపణలపై మంథని మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

**విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు**

**ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ అనంతరం కలెక్టర్ నిర్ణయం**

మంథని, ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి): మంథని మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.ఎన్. జయప్రకాశ్‌పై వచ్చిన ఆర్థిక ఆరోపణల నేపథ్యంలో సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.



ఆగస్టు 7న మంథని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు జయప్రకాశ్‌పై పలు ఆర్థిక ఆరోపణలు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించి ప్రాథమిక విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, విధుల పట్ల అంకితభావం లోపించడం, ప్రభుత్వ ఉద్యోగికి తగని ప్రవర్తన వంటి అంశాలు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (ప్రవర్తనా) నిబంధనలు--1964లోని రూల్ 3(1), 3(2) నిబంధనలను ఉల్లంఘించినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిపారు. శాఖాపరమైన విచారణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్--1991లోని రూల్ 20 ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు అదే నిబంధనల్లోని రూల్ 8(1) ప్రకారం జయప్రకాశ్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లరాదని ఆదేశించినట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్ కాలానికి జీవనాధార భత్యంతో పాటు డీఏ, ఇతర పరిహార భత్యాలు చెల్లించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

# విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి

## పాఠశాలలు, అంగన్‌వాడీలు, పల్లె దవాఖానల్లో సేవలపై కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి)విద్యార్థులు క్రీడా ప్రతిభతో పాటు విద్యలోనూ ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం, గ్రామీణ ప్రాంతాల్లోని పల్లె దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పాల్వంచ మండలం కిన్నెరసాని, యానం బైలు, రాజాపురం ప్రాంతాల్లోని కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాల, యానం బైలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, పల్లె దవాఖాన, రాజాపురం అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, క్రీడా శిక్షణ, వసతి, భోజనం, వైద్య సేవలు, పౌష్టికాహారం, పారిశుద్ధ్య సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

క్రీడా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖి

కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాలలో తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల, గ్రంథాలయం, క్రీడా ప్రదేశాలు, పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, భవనాల పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి విద్యా ప్రగతి, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, విద్యా సామగ్రి, బోధన తదితర అంశాలపై ఆరా తీశారు. వంటశాలను పరిశీలించి ఆహార పదార్థాల నాణ్యత, తయారీ విధానం, మెనూ అమలును పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు.

విద్యార్థులు ఏయే క్రీడల్లో శిక్షణ పొందుతున్నారు, పోటీల్లో పాల్గొంటున్నారా, క్రీడా సామగ్రి అందుబాటులో ఉందా అనే వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి మెరుగైన శిక్షణ అందించాలని సూచించారు. విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలని అన్నారు.

మధ్యాహ్న భోజనంపై అసంతృప్తి

యానం బైలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. భోజనం నాణ్యత, రుచి, మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ రోజు నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, భోజన నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# కీర్తిశేషులు శ్రీ చందా హనుమంతరావుకు భద్రాచలం బార్ అసోసియేషన్ ఘన నివాళి

## న్యాయవాద వృత్తిలో ఆయన సేవలు చిరస్మరణీయం.. రెండు నిమిషాల మౌనం పాటించిన న్యాయవాదులు



భద్రాచలం, ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి): భద్రాచలం బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ సహచర న్యాయవాది కీర్తిశేషులు శ్రీ చందా హనుమంతరావు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల భద్రాచలం న్యాయవాద సమాజం తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేసింది. ఆయన మరణం న్యాయవాద వర్గానికి మాత్రమే కాకుండా ఆయనతో సన్నిహితంగా మెలిగిన ప్రతి ఒక్కరికీ తీరని లోటని పలువురు పేర్కొన్నారు. న్యాయవాద వృత్తిలో ఆయన అందించిన సేవలు, సహచర న్యాయవాదులతో ఆయనకు ఉన్న సత్సంబంధాలు, వృత్తిపట్ల ఆయనకున్న నిబద్ధత ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.

కీర్తిశేషులు శ్రీ చందా హనుమంతరావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మంగళవారం భద్రాచలం బార్ అసోసియేషన్ హాల్‌లో ప్రత్యేక సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తొలుత కీర్తిశేషులు శ్రీ చందా హనుమంతరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం ఆయన మృతికి గౌరవ సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్‌లో విషాద వాతావరణం నెలకొంది. సహచర న్యాయవాదులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.

సేవలను గుర్తు చేసుకున్న న్యాయమూర్తులు

ఈ సంతాప సభకు ముఖ్య అతిథులుగా జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ శివ నాయక్, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి దుర్గాభవాని హాజరై కీర్తిశేషులు శ్రీ చందా హనుమంతరావుకు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో శ్రీ చందా హనుమంతరావు అందించిన సేవలు ఎప్పటికీ స్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. న్యాయ వృత్తి అనేది సమాజంలో ఎంతో బాధ్యతతో కూడుకున్నదని, అలాంటి వృత్తిలో ఎంతోకాలం పనిచేసిన ఆయన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

న్యాయస్థానాల్లో వాదనలు వినిపించడమే కాకుండా న్యాయవాద వృత్తి పట్ల బాధ్యత, క్రమశిక్షణ, వృత్తి విలువలను పాటించడం ఎంతో ముఖ్యమని, శ్రీ చందా హనుమంతరావు ఈ విలువలకు ప్రాధాన్యత ఇచ్చేవారని వక్తలు గుర్తుచేశారు.

"న్యాయవాద రంగంలో శ్రీ చందా హనుమంతరావు అందించిన సేవలు ఎప్పటికీ స్మరణీయంగా ఉంటాయి. ఆయన మరణం భద్రాచలం న్యాయవాద సమాజానికి తీరని లోటు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం" అని వారు పేర్కొన్నారు.

సహచర న్యాయవాదులకు తీరని లోటు

శ్రీ చందా హనుమంతరావు మరణం పట్ల బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాదిగా ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను పలువురు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

న్యాయవాద వృత్తిలో సీనియర్‌గా ఉంటూ జూనియర్ న్యాయవాదులకు అందించిన సహకారం, వృత్తిపరమైన అంశాల్లో ఇచ్చిన సూచనలు, సహచరులతో ఆయన వ్యవహరించిన తీరు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు.

ఒక సహచరుడిని కోల్పోవడం ఎంతటి బాధాకరమైన విషయమో, ఆయనతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ విషాదం మరింత బాధను కలిగించిందని అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, న్యాయవాద వృత్తిలో ఆయన అందించిన సేవలు, ఆయనతో కలిసి పనిచేసిన జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపం

ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ కీర్తిశేషులు శ్రీ చందా హనుమంతరావు మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్‌లో సీనియర్ సహచరుడిగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు.

వైస్ ప్రెసిడెంట్ శ్రీ సున్నం రమేష్, జనరల్ సెక్రటరీ శ్రీ పూసాల శ్రీనివాసాచారి తదితరులు కూడా సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కీర్తిశేషులు శ్రీ చందా హనుమంతరావు కుటుంబ సభ్యులకు ఈ సమయంలో భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బార్ అసోసియేషన్ సభ్యులు ప్రార్థించారు.

పెద్ద సంఖ్యలో పాల్గొన్న న్యాయవాదులు

ఈ సంతాప కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కొడాలి శ్రీనివాసన్, వైస్ ప్రెసిడెంట్ శ్రీ సున్నం రమేష్, జనరల్ సెక్రటరీ శ్రీ పూసాల శ్రీనివాసాచారి, లేడీ రిప్రజెంటేటివ్ తరుణి, మాజీ అధ్యక్షులు శ్రీ కోట దేవదానం పాల్గొన్నారు.

అలాగే సీనియర్ న్యాయవాదులు రావి రామ్మోహన్, ముత్యాల కిషోర్, పేరాల నాగరాజు, పేరాల వెంకటేశ్వర్లు, బండారు అరుణ్ చంద్, అవులూరి సత్యనారాయణ, కే. అరుణ శ్రీ, పామరాజు తిరుమల రావు, బండారు రమేష్, ఎం.వి. రమ, భాష్యం శారద, దాట్ల సంధ్య, బి. రామకృష్ణ, ఎం. సంధ్యారాణి, వలవల సురేష్ కుమార్, రవితేజ, కారం రమేష్, కోరాడ శ్రీనివాస్, గాయత్రి, కొత్తపల్లి రాంబాబు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

వీరితో పాటు భద్రాచలం బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై కీర్తిశేషులు శ్రీ చందా హనుమంతరావు సేవలను స్మరించుకున్నారు.

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ తరపున కీర్తిశేషులు శ్రీ చందా హనుమంతరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తమ సహచర న్యాయవాదిని కోల్పోవడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.

శ్రీ చందా హనుమంతరావు భౌతికంగా మన మధ్య లేకపోయినా.. న్యాయవాద వృత్తిలో ఆయన అందించిన సేవలు, సహచరులతో ఆయనకు ఉన్న అనుబంధం, ఆయనతో కలిసి పనిచేసిన జ్ఞాపకాలు ఎప్పటికీ న్యాయవాద సమాజంలో నిలిచిపోతాయని పలువురు పేర్కొన్నారు.

ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ సంతాప సభ ముగిసింది.

# సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు



సత్తుపల్లి ఆగస్టు 11 ( వుదయం ప్రతినిధి): సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం లో – సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ కార్మికులకు " నిత్యావసర సరుకులు అందించిన... రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అనంతరం సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ కార్మికులకు స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేసిన.... రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కార్మికులు తో కలిసి పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ నరసింహా, మున్సిపల్ చైర్మన్ రిహాన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, కో ఆప్షన్ సభ్యులు ఎండి ఫయాజ్ చిన్న భుట్టో మున్సిపల్ కౌన్సిలర్స్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు,మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు..

# పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామివారికి కళ్యాణోత్సవం



సూర్యాపేట ఆగస్టు 11 వుదయం ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి పునర్వసు జన్మ నక్షత్ర సందర్భంగా మంగళవారం స్వామివారి మాస కళ్యాణాన్ని ఆలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతా, రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలతో అలంకరించి, వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ రకాల పండ్లను నైవేద్యంగా సమర్పించారు. శాస్త్రోక్తంగా కళ్యాణ తంతులిను నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నకరకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, శీలా శంకర్, సోమ సుమన్, వాసా కృష్ణ, చింత వెంకన్న, అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మధిరలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



మధిర,ఆగస్టు 11, వుదయం ప్రతినిధి:మధిర,వైరా ప్రధాన రహదారిలోని పీవీఆర్ కళ్యాణ మండపం సమీపంలో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడంతో మధిరలో కలకలం రేగింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి ముఖం,చేతులపై రక్తపు మరకలు కనిపించడంతో మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ఖమ్మం నుంచి క్లూస్ టీంను రప్పించి ఆధారాలను సేకరిస్తున్నారు. రూరల్ సీఐ మధు, టౌన్ సీఐ రమేష్, ఎస్ఐ నవిత సంఘటనా స్థలంలో పరిశీలనలు నిర్వహిస్తూ దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు. మృతుడి వివరాలు ఇంకాతెలియరాలేదని, కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకున్న ఈ.ఈ. సత్యనారాయణ



చిలుకూరు ఆగస్టు 11 :( వుదయం ) : మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా డివిజన్ ఇరిగేషన్ ఈఈ సత్యనారాయణ మంగళవారం బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు మండల ప్రత్యేక అధికారిగా పని చేసిన ఎస్సీ కార్పోరేషన్ అధికారిణి ధయానందరాణి పదవి విరమణ కావడంతో అ స్థానంలో తాను నియామకం అయినట్లుగా తెలిపారు. మండల సమగ్రాభివృద్ధికి తన వంతు "కృషి చేయనున్నట్లుగా తెలిపారు,

# యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్ట్ లపై సీపీఎం ప్రజా ఉద్యమం

## - పాలకులు నిర్లక్ష్యం వీడి నిధులు విడుదల చేయాలి
## - ఆగష్టు 29,30,31భువనగిరి నుండి హైదరాబాద్ పాదయాత్ర
## - 31న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సీపీఎం మహాధర్నా
## - సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్




యాదాద్రి భువనగిరి ఆగస్టు 11, వుదయం ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించడంలో గత, ప్రస్తుత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని వాటి పరిష్కారం కోసం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కీలక ప్రాజెక్టులుగా ఉన్న బస్వాపురం ప్రాజెక్టు, గంధమల్ల ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు, నవాబ్ పేట రిజర్వాయర్ ప్రాజెక్టు, చిన్న నీటి పారుదల కాలువలైన ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాదిగాని, ఆసిఫ్ నహర్ కాలువ పునరుద్దరణ పనులు పూర్తి చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29, 30, 31తేదీలలో సీపీఎం చలో హైదరాబాద్ పేరిట రైతులు, నిర్వాసితులు,ప్రజలతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి పాదయాత్ర ప్రారంభమై 31న హైదరాబాద్ ఇందిరా ధర్నా చౌక్ కు చేరుకుంటుందన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే " మహా ధర్నా " లో రైతులు, వ్యవసాయ కార్మికులు, నిర్వాసితులు, వృత్తి దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 90 శాతం పూర్తయిన బస్వాపురం ప్రాజెక్టుకు మిగతా నిధులు ఇవ్వడంలో జాప్యంపై వివరణ ఇవ్వాలన్నారు. సుమారు 420 కోట్లకు పైచిలుకు డబ్బులు నిర్వాసితులకు చెల్లించవలసి ఉందన్నారు. 80 కోట్లు మంజూరు చేసినట్లు చెబుతున్న ఫైనాన్స్ కమిటీ వద్ద సంవత్సరం నుండి నిధులు నిలిచిపోయాయి. అన్నారు. అరకోర, అత్తెసరు నిధులు కేటాయిస్తూ దశాబ్దాల తరబడి ప్రాజెక్టు పూర్తి చేయకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే సీపీఎం పోరాటం చేస్తుందన్నారు. భూ నిర్వాసితుల రైతుల ఖాతాలో నిధులు జమ చేయాలన్నారు. పాలమూరి రంగారెడ్డి ప్రాజెక్టు ఎదుల రిజర్వాయర్ ద్వారా డిండి ప్రాజెక్టుకు నీళ్లు తేవాలన్నారు. డిండి ప్రాజెక్టు ద్వారా రాచకొండ ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి రిజర్వాయర్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ మండలాల గ్రామాలకు గ్రావిటీ ద్వారా సాగు నీరు అందించాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నవాబుపేటకు నీళ్లు ఇస్తామని సుమారు 15 సంవత్సరాల కింద కాల్వలు తోవ్వారని కానీ అందులో నీళ్లు లేక నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువ వెడల్పు పనులు నిలిచిపోయాయి అన్నారు. పిలాయిపల్లి, బునాదిగాని కాలువల పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. కాలువల కింద 30 కల్వర్టులు కట్టవలసి ఉందన్నారు. జిల్లాలో మూసి ప్రక్షాళన, గోదావరి జలాలు అనుసంధానంకై ప్రభుత్వం దగ్గర డిపిఆర్ లేదని విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు ద్వారా చెరువులు నింపడానికి పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందించి నిధులు కేటాయించాలని, శామీర్పేట కాల్వ ద్వారా బొమ్మలరామారం, బీబీనగర్, భువనగిరి, పోచంపల్లి మండలాలకు సాగునీరు అందించాలన్నారు. ఈ నెల 16న సాగు తాగునీటి సమస్య పరిష్కారం కోసం వివిధ రాజకీయ పక్షాలతో, ప్రజాసంఘాలతో, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం భువనగిరిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 31న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాకు పెద్ద ఎత్తున అన్ని వర్గాలు తరలిరావాలని యండి జహంగీర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

# రైతులతో మాట - పంట మార్పిడికి బాట' కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, ఆగస్టు 11: వుదయం ప్రతినిధి : ''వాతావరణం మారుతోంది, నీళ్లు తగ్గుతున్నాయి. అందుకే తక్కువ నీటితో ఎక్కువ లాభం వచ్చే ఆరుతడి పంటల వైపు రైతులు మళ్లాలి" అని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్లి సూచించారు. మంగళవారం జిల్లాలో నిర్వహిస్తున్న లి'రైతులతో మాట – పంట మార్పిడికి బాట' కార్యక్రమంలో భాగంగా ఆయన లిఆత్మకూరు, మద్దిరాల, నూతనకల్లులి మండలాల్లో పర్యటించారు. స్వయంగా వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లి రైతులతో ముచ్చటించి దిశానిర్దేశం చేశారు. జర్బరా సాగు బాగుంది ఆత్మకూరు మండలంలోనిలి వీరారెడ్డి, సందీప్ రెడ్డి పొలాల్లో సాగవుతున్న పెసర, బంతిలి తోటలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం తుమ్మలపల్లి గ్రామంలో రైతు సౌనయ్య సాగు చేస్తున్న 'జర్బరా' పూల పాలీహౌస్‌నులి చూసి అభినందించారు. "వరికి బదులు ఇలాంటి కొత్త రకం పంటలు వేయడం వల్ల ఆర్థికంగా మంచి లాభాలు ఉంటాయి" అని చెప్పారు. లికంది, బొబ్బర్లు, వేరుశనగ, మొక్కజొన్న, జొన్నలు, సజ్జలు, కూరగాయలులి పండిస్తే తక్కువ కాలంలోనే చేతికి డబ్బులొస్తాయని వివరించారు. మద్దిరాల మండలం పోలుమల్లలోలి రైతు ఎల్లు వెంకటరెడ్డి ఆయిల్ పామ్ తోటలో అంతర పంటగా పెసరలి వేయడాన్ని కలెక్టర్ పరిశీలించారు. మిగిలిన భూముల్లో లిమిర్చిలి సాగు చేసుకోవాలని సూచించారు. నూతనకల్లు మండలంలోలి కొండ్ర వెంకటరెడ్డి, వినోద్ పొలాల్లో పత్తి, కంది అంతర పంటలనులి చూసి సలహాలిచ్చారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు వరి సాగును తగ్గించుకోవాలనిలి కోరారు. జిల్లాలో లిఆయిల్ పామ్ సాగును ఒక ఉద్యమంలాలి చేపట్టాలని ఉద్యానవన శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా ఆయిల్ పామ్ వేసే రైతులకు పూర్తి సమాచారం అందించాలన్నారు. మండలంలో సక్సెస్ అయిన రైతుల విజయగాథలను ఇతరులకు వివరించాలని సూచించారు. పది రోజుల పాటు నిర్వహించే 'రైతులతో మాట' కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న భూములను గుర్తించి, ఆ రైతులను పంట మార్పిడి వైపు మళ్లించాలని ఆదేశించారు. మండలాల్లో విత్తనాలు ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని, క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన, విస్తరణ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లిజిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఆత్మకూరు(ఎస్), నూతనకల్లు, మద్దిరాల మండల ప్రత్యేక అధికారులు డి. విశాల్, భారతి, తహసిల్దార్లు అమిన్ సింగ్, శ్రీనివాస్, తబితలి, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవా సమితి సభ్యులకు అధ్యక్షులు బచ్చు పురుషోత్తం చేతుల మీదుగా గుర్తింపు కార్డుల పంపిణీ



సూర్యాపేట ఆగస్టు 11 : శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో సమాజ సేవ చేయాలనే లక్ష్యంతో చేరిన సభ్యులకు గుర్తింపు కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం సంఘ కార్యాలయంలో కార్డులను సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి చొరవతో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరికి హైదరాబాద్ లోని రెండు కార్పొరేట్ ఆస్పత్రుల్లో, కర్నూలు, వనపర్తి లో కూడా ఫీజు రాయితీ కల్పించడం జరిగిందని తెలిపారు. శ్రీ వాసవి సేవా సమితి ద్వారా ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సమాజ సేవపై ఆసక్తి ఉన్నవారు సభ్యులుగా చేరవచ్చని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ వాసవి సేవా సమితి సహాయ కార్యదర్శి బజ్జూరి శ్రీనివాస్ కు గుర్తింపు కార్డును అధ్యక్షులు అందజేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడి పద్ధతి పాటించాలి

## - ఎంపీడీవో ముక్క పాటి నరసింహారావు.



చిలకూరు ఆగస్టు 11:( వుదయం ) : ఎలినినో ప్రభావం కారణంగా రైతులు ఎక్కువ నీటి అవసరం ఉండే వరి సాగు కాకుండా ఆరుతడ పంటలు సాగు చేయాలని ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు ' అన్నారు. మంగళవారం చిలుకూరులో రైతులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలినినో తో సాదారణ వర్షపాతం కంటే నేటి వరకు తక్కువ వర్షం షాత నమోదు అయిందని తక్కువ నీటితో సాగయ్యే మినుములు, పెసర కందులు పండించాలన్నారు, కావునా ప్రభుత్వం సూచించిన విధంగా ఆరుతడి పంటలు సాగు చేసుకొని ఆర్ధికంగా నష్ట పోకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, గ్రామ కార్యదర్శి షరీఫ్వుద్దీన్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడి పద్ధతి పాటించాలి

## - ఎంపీడీవో ముక్క పాటి నరసింహారావు.



చిలకూరు ఆగస్టు 11:( వుదయం ) : ఎలినినో ప్రభావం కారణంగా రైతులు ఎక్కువ నీటి అవసరం ఉండే వరి సాగు కాకుండా ఆరుతడ పంటలు సాగు చేయాలని ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు ' అన్నారు. మంగళవారం చిలుకూరులో రైతులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలినినో తో సాదారణ వర్షపాతం కంటే నేటి వరకు తక్కువ వర్షం షాత నమోదు అయిందని తక్కువ నీటితో సాగయ్యే మినుములు, పెసర కందులు పండించాలన్నారు, కావునా ప్రభుత్వం సూచించిన విధంగా ఆరుతడి పంటలు సాగు చేసుకొని ఆర్ధికంగా నష్ట పోకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, గ్రామ కార్యదర్శి షరీఫ్వుద్దీన్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు ఏఎన్‌సీ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి



మునగాల, ఆగస్టు 11 ( వుదయం): గర్భిణీ స్త్రీలు ఏఎన్‌సీ (ఆంటీనేటల్ కేర్) వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వినయ్ కుమార్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కలకోవ సబ్‌సెంటర్‌లో నిర్వహించిన ఏఎన్‌సీ డే కార్యక్రమంలో కలకోవ, విజయరామపురం, జగన్నాధపురం గ్రామాలకు చెందిన గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని, ఆకుకూరలు, పండ్లు, పాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. వైద్యుల సూచన మేరకు క్యాల్షియం, ఐరన్ మాత్రలను క్రమం తప్పకుండా వేసుకోవాలని తెలిపారు. ప్రతి వారం ఒక్కో సబ్‌సెంటర్‌లో ఏఎన్‌సీ డే నిర్వహిస్తున్నామని, గర్భిణీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భాస్కర్ రాజు, నర్సింగ్ ఆఫీసర్ లక్ష్మి, ఫార్మసిస్ట్ శాంతయ్య, ల్యాబ్ టెక్నీషియన్ వి. ఫణిందర్, ఏఎన్ఎం మిడిసినమెట్ల నరసమ్మ, ఆశా కార్యకర్తలు జి. భాగ్యలక్ష్మి, ఎస్. నాగమణి, డి. నాగమణి, కే. మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కోరుకొండిలో శరవేగంగా అభివృద్ధి పనులు!

## ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చౌరవతో సర్పంచ్ భూదాటి గీతా నారపరెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా నిర్మాణ పనులు





కల్లూరు,ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి) : కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండి గ్రామంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత,డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ చొరవతో, గ్రామ సర్పంచ్ భూదాటి గీత నారపరెడ్డి ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.

ఈ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం సుమారు రూ. 10 కోట్ల నిధులను మంజూరు చేసింది.

ముఖ్యమైన పని: గ్రామంలో ప్రధానంగా పాత డ్రైనేజీ స్థానంలో కొత్త, ఆధునిక సిమెంటు కాలువల నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల మురుగు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం కానుంది.

పనుల పురోగతి: డ్రైనేజీ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ పనుల వల్ల గ్రామ రూపురేఖలే మారిపోనున్నాయి.

అందుబాటులో నిధులు: ప్రభుత్వం రూ. 10 కోట్లు మంజూరు చేయడంతో, గ్రామ అభివృద్ధికి అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను కూడా కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

ఈ అభివృద్ధి పనుల పట్ల పెద్ద కోరుకొండి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు సర్పంచ్ భూదాటి గీత నారపరెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామ రూపురేఖలు పూర్తిగా మారుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# పంట మార్పిడిపై రైతులకు అవగాహన



మునగాల ఆగస్టు 11 (వుదయం ): మునగాలమండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో పంట మార్పిడిపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులతో పంట మార్పిడి విధానం, దాని వల్ల కలిగే ప్రయోజనాలు, సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు, సిబ్బంది చర్చించారు.

ఒకే పంటను వరుసగా సాగు చేయడం వల్ల భూమిలోని కొన్ని పోషకాలు తగ్గిపోయే అవకాశం ఉంటుందని, పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు భూసారాన్ని మెరుగుపరచుకోవచ్చని రైతులకు వివరించారు. వివిధ రకాల పంటలను మారుస్తూ సాగు చేయడం వల్ల తెగుళ్లు, చీడపీడల ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని, సాగు ఖర్చులను నియంత్రించుకోవడానికి కూడా పంట మార్పిడి ఉపయోగపడుతుందని తెలిపారు.

రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, మార్కెట్‌లో పంటలకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. వ్యవసాయంలో ఆధునిక విధానాలను పాటిస్తూ, అధికారులు అందించే సూచనలు మరియు సలహాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీ, పంచాయతీ కార్యదర్శి, వీఓఏతో పాటు నర్సింహాపురం గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు. పంట మార్పిడిపై రైతులు అడిగిన పలు సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.

# గత వారం రోజుల నుండి వెలగని విది దీపాలు

## పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి



చిలుకూరు ఆగస్టు 11:( వుదయం ) : మండలం లోని రామాపురం గ్రామంలో గత వారం రోజులుగా ఐదో వార్డులో విది లైట్లు వెలగవటలేదు. ఈ విషయంపై పలుమార్లు పంచాయితీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన సరైన చర్య తీసుకోలేదు. ఇట్టి విషయంపై పలువురు నాయకులు పంచాయతీ కార్యదర్శి ని కలిసి మీరు ఈ విధంగా స్పందించడం కరెక్టు కాదు మీపై ఎంపీడీవోకి కంప్లైంట్ ఇస్తామని చెప్పినా కానీ మీరు నాపై కంప్లైంట్స్ ఇస్తే నేను మరో గ్రామానికి కార్యదర్శి గా వెళ్తాను కానీ మీరు నన్ను ఏమి చేయలేరు అంటూ మొరటుగా అర్థం లేని సమాధానాలు ఇస్తూ ముఖం చాటేస్తున్నాడని పలువురు నాయకులు అంటున్నారు గ్రామ ప్రజలకు అందుబాటులో లేకుండా గ్రామ అభివృద్ధికి సహకరించని పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని మండల ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్తామని గ్రామ ప్రజలు ప్రజా సంఘాలు పలువురు నాయకులు తెలియపరిచారు.

# చేయూత కొత్త పింఛన్లకు దరఖాస్తుల పరిశీలన

## ఆగస్టు 31 వరకు అవకాశం.. అర్హత నిబంధనల్లో మార్పు లేదు



మునగాల ఆగస్టు 11 (వుదయం):-

అర్హులైన పేదలు, బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేయూత సామాజిక భద్రత పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు చర్యలు చేపట్టింది. కొత్త పింఛన్ల కోసం అర్హుల నుంచి ఆగస్టు 31, 2026 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు.

తొలిదశలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న అర్హులకు పింఛన్లు మంజూరు చేయనున్నారు.

కొత్త పింఛన్లకు సంబంధించి అర్హత ప్రమాణాల్లో ఎలాంటి మార్పు చేయలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2014 నుంచి 2018 మధ్య జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న నిబంధనల ప్రకారమే అర్హతను పరిశీలించనున్నారు. ప్రజాపాలన వారోత్సవాలు, 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామసభలు, ప్రజావాణిలో ఇప్పటికే అందిన దరఖాస్తులను కూడా పరిశీలనలోకి తీసుకుంటారు.

గతంలో దరఖాస్తు చేసి అవసరమైన అన్ని ధ్రువపత్రాలు సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. అవసరమైన పత్రాలు సమర్పించని వారు, ఇప్పటివరకు దరఖాస్తు చేయని అర్హులు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు.

వితంతువులకు భర్త మరణ ధ్రువపత్రం, ఒంటరి మహిళలకు సెపరేషన్ ధ్రువపత్రం లేదా స్థానిక విచారణ నివేదిక, గీత కార్మికులకు ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ, చేనేత కార్మికులకు చేనేత-జౌళి శాఖ ధ్రువీకరణ, ఫైలేరియా బాధితులకు వైద్య ఆరోగ్య శాఖ ధ్రువీకరణ అవసరమని అధికారులు తెలిపారు.

దరఖాస్తుల పరిశీలన అనంతరం క్షేత్రస్థాయిలో అర్హతలను తనిఖీ చేసి, అర్హుల జాబితాను జిల్లా స్థాయికి పంపనున్నారు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో పింఛన్ మంజూరు ప్రక్రియను పూర్తి చేయనున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పథకం ప్రయోజనం అందేలా స్వయం సహాయక సంఘాల సమాఖ్యలు సహకరించాలని ప్రభుత్వం సూచించింది.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడిగా అందుర్తి క్రాంతి

## సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తా: అందుర్తి క్రాంతి



భద్రాచలం, ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి): నాయి బ్రాహ్మణ సేవా సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ అన్నారు. భద్రాచలంలో మంగళవారం నిర్వహించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 500/82 ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని సంఘం భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా నిలవాలని సూచించారు. సంఘాన్ని కేవలం సమావేశాలకే పరిమితం చేయకుండా, సభ్యుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి డివిజన్, జిల్లా స్థాయి వరకు సంఘాన్ని మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

సంఘ సభ్యుల మధ్య పరస్పర సహకారం, ఐక్యత, సమన్వయం మరింత పెరగాలని ఆయన ఆకాంక్షించారు. నాయి బ్రాహ్మణ వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. సమాజంలోని ప్రతి కుటుంబానికి సంఘం అండగా నిలిచే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని తెలిపారు.

డివిజన్ కమిటీల ఏర్పాటు

సమావేశం అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని వివిధ డివిజన్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా భద్రాచలం డివిజన్ అధ్యక్షుడిగా అందుర్తి క్రాంతిని ఏకగ్రీవంగా నియమించారు. ఆయనకు జిల్లా నాయకత్వం బాధ్యతలను అప్పగిస్తూ శుభాకాంక్షలు తెలియజేసింది.

భద్రాచలం డివిజన్ పరిధిలోని నాయి బ్రాహ్మణ కుటుంబాలను సంఘం పరిధిలోకి తీసుకురావడంతో పాటు, సభ్యుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. కొత్తగా ఏర్పాటైన డివిజన్ కమిటీ ద్వారా సంఘ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని నిర్ణయించారు.

బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తా: క్రాంతి

భద్రాచలం డివిజన్ అధ్యక్షుడిగా నియమితులైన అందుర్తి క్రాంతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను ఎంతో గౌరవంగా స్వీకరిస్తున్నానని తెలిపారు. తనను అధ్యక్షుడిగా ఎంపిక చేసిన జిల్లా నాయకత్వానికి, సంఘం ముఖ్య కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధి కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని చెప్పారు. భద్రాచలం డివిజన్‌లోని నాయి బ్రాహ్మణ కుటుంబాల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సంఘ నాయకత్వంతో కలిసి పనిచేస్తానని తెలిపారు.

సంఘ సభ్యులందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ ఐక్యతకు పెద్దపీట వేస్తానని అన్నారు. ప్రతి సభ్యుడు సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తానని పేర్కొన్నారు. యువతను సంఘ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి, వారి విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

వృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యం

నాయి బ్రాహ్మణ వృత్తిదారులు తమ వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిపై చర్చించేందుకు ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని క్రాంతి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రుణ సదుపాయాలు, స్వయం ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

వృత్తిని ఆధునిక పద్ధతులకు అనుగుణంగా అభివృద్ధి చేసుకోవడానికి అవసరమైన శిక్షణ, సమాచారం అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అందుబాటులో ఉన్న సంక్షేమ అవకాశాలను చేరవేయడంలో సంఘం తన వంతు పాత్ర పోషిస్తుందని అన్నారు.

యువతకు ప్రోత్సాహం

సమాజంలోని యువత విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ముందుకు వెళ్లేందుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాల్సిన అవసరం ఉందని క్రాంతి పేర్కొన్నారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు, సంఘ భవిష్యత్ కార్యక్రమాల్లో వారికి కీలక బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మహిళలు, యువత, వృత్తిదారులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి వాటిపై సంఘం తరఫున చర్చలు నిర్వహిస్తామని చెప్పారు. సంఘం బలోపేతానికి ప్రతి సభ్యుడి సహకారం అవసరమని ఆయన అన్నారు.

సభ్యుల హర్షం

భద్రాచలం డివిజన్ అధ్యక్షుడిగా అందుర్తి క్రాంతి నియమితులైన విషయం పట్ల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. క్రాంతి ఆధ్వర్యంలో భద్రాచలం డివిజన్‌లో సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలియజేస్తూ సంఘ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సంఘ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ భద్రాచలం డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా నాయకులు, ముఖ్య కార్యకర్తలు, డివిజన్ నాయకులు, భద్రాచలం ప్రాంతానికి చెందిన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలి



మునగాల ఆగస్టు 11 (వుదయం ): ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని జిల్లా ప్రజా పరిషత్ సూర్యాపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. మహాలక్ష్మి రైతులకు సూచించారు. మాధవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరం ఉన్న వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మినుములు, కందులు, బొబ్బర్లు, పెసర్లు, ఆముదాలు తదితర పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవడంతో పాటు రైతులు పంటను కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల ఎంపిక చేసుకోవాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో నష్టాలను కొంతవరకు తగ్గించుకోవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాధవరం గ్రామపంచాయతీ సర్పంచ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దిన్‌దయాల్, మాధవరం ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి, రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో ప్రతి అంశంపై చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలి : కలెక్టర్ దివాకర టిఎస్

### బాధితులకు పరిహారం విడుదలలో జాప్యం చేయొద్దు

### సివిల్ రైట్స్ డేలో అట్రాసిటీ చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలి

### కేసుల దర్యాప్తు, కోర్టు కేసుల ఫాలో అప్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

### కలెక్టరేట్ లో జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశం



ఖమ్మం, వుదయం బ్యూరోఆగస్టు-11 : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుకు సంబంధించి జిల్లా, మండల, గ్రామ స్థాయిలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు ప్రస్తావించిన ప్రతి అంశంపై సంబంధిత అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకుని యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రతి నెల మండల స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రతి మండలంలో కనీసం 100 మంది పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ గుర్తింపు కార్డులు కేవలం సభ్యుల గుర్తింపు కోసం మాత్రమేనని, ఎలాంటి ప్రోటోకాల్ లేదా ప్రాధాన్యత కల్పించేందుకు కాదని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు సివిల్ రైట్స్ డే కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమకు తెలిసిన ఎవరైనా మాదకద్రవ్యాల వంటి కొత్త అలవాట్లకు గురైతే అధికారులకు సమాచారం అందించాలని, వారికి అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# కాలుష్య కోరల్లో వెంకట్రాంపురం గ్రామం

### డంపింగ్ యార్డ్ పొగతో ఊపిరాడని గ్రామం

### 24 గంటలూ విషపు పొగ ఇళ్లల్లోకి కూడా

### మేము మనుషులం కాదా? మా ప్రాణాలకు విలువ లేదా?

### ఆసుపత్రుల పాలవుతున్న గ్రామం - చిన్న పిల్లల భవిష్యత్తు ఏంటని తల్లిదండ్రులు కన్నీరు

అనంతగిరి, ఆగస్టు 11 వుదయం ప్రతినిధి : మా ఊర్లో ప్రజలు చనిపోయినా పర్వాలేదు, కానీ కోదాడ మున్సిపాలిటీ చెత్తను మాత్రం ఎక్కడ





వేయకుండా ఉండలేం అనే నిర్లక్ష్య ధోరణితో అధికారులు, స్థానిక నాయకులు వ్యవహరిస్తున్నారా? అనే సందేహం అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామస్తుల్లో బలంగా నాటుకుంది. కోదాడ పట్టణానికి చెందిన మున్సిపల్ ఘన వ్యర్థాల డంపింగ్ యార్డ్ గత కొన్ని సంవత్సరాలుగా వెంకట్రాంపురం గ్రామ శివారులో ఉండడంతో ఈ గ్రామం ప్రతి రోజూ నరకయాతన అనుభవిస్తోంది.

ఇళ్ల ను కమ్మేస్తున్న విషపు పొగ

రోజూ ఉదయం 6 గంటలకు, రాత్రి 8 గంటలకు చెత్తకు నిప్పు పెట్టడం అలవాటుగా మారింది. దీంతో వెలువడే దట్టమైన నల్లటి పొగ, ప్లాస్టిక్ కాలిన కంపు వాసన గ్రామమంతా కమ్ముకుంటోంది. కిటికీలు, తలుపులు మూసినా పొగ ఇళ్లల్లోకి వచ్చి ఊపిరాడకుండా చేస్తోంది. వేసవిలో వడగాలి, వర్షాకాలంలో తడి చెత్త కంపు ఏ కాలంలోనూ గ్రామస్తులకు నిమ్మది లేదు. పండుగల సమయంలో కూడా ఇంట్లో కూర్చుని ప్రశాంతంగా భోజనం చేయలేని పరిస్థితి. బట్టలు ఆరేయడానికి కూడా భయపడుతున్నారు. పొగ కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు దగ్గు, ఉబ్బసం, కంటి మంటతో బాధపడుతున్నారు. రోడ్లపై వెళ్లే వాహనదారులకు కూడా దృశ్యమానత తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

ఆసుపత్రుల పాలవుతున్న గ్రామ ప్రజలు– చిన్న పిల్లల భవిష్యత్తు ఏంటని తల్లిదండ్రులు కన్నీరు

డంపింగ్ యార్డ్ వల్ల గ్రామంలో శ్వాసకోశ వ్యాధులు 200% పెరిగాయి. ఎంతో మంది ఉబ్బసం, దగ్గు, జలుబుతో నరకయాతన చవితిస్తున్నారు. చిన్న పిల్లల్లో ఉబ్బసం, న్యుమోనియా, వృద్ధుల్లో సి.ఓ.పి.డి, గుండె సంబంధిత సమస్యలు, మహిళల్లో అలర్జీలు, చర్మవ్యాధులు, గర్భిణీల్లో సమస్యలు పెరుగుతున్నాయి. గత ఏడాదిలో మా గ్రామంలోనే పొగ వల్ల వచ్చిన జబ్బులతో ఎంతో మంది చనిపోయారు. ఇంకా ఆసుపత్రుల పాలైన వారు వందల్లోనే ఉన్నారు. ప్రతి ఇంట్లోనూ ఏదో ఒకరు మందులు వాడుతున్నారు. వైద్య ఖర్చులు భరించలేక అప్పులు చేస్తున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల డంపింగ్ యార్డ్ కు కేవలం 500 మీటర్ల దూరంలో ఉంది. పొగ వల్ల పిల్లలు తరగతుల్లో కూర్చోలేకపోతున్నారు. టీచర్లు కూడా అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భాలు ఉన్నాయి. పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని తల్లిదండ్రులు రోజూ కన్నీరు పెడుతున్నారు.

అధికారుల చుట్టూ 100 సార్లు తిరిగాం

1. గ్రామస్తుడు గరిడేపల్లి వీరబాబు

గత కొన్ని ఏళ్లుగా కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ లకు వందల వినతులు ఇచ్చాం. ప్రతిసారీ "చర్యలు తీసుకుంటాం" అనే హామీ తప్ప ఫలితం శూన్యం. ఎమ్మెల్యే, ఎంపీలు వచ్చి ఫోటోలు దిగి వెళ్లి పోతున్నారు. ఎన్నికల ముందు ప్రతి నాయకుడు "తొలగిస్తాం" అని ప్రమాణం చేశారు. ఊరూరా తిరిగి ఓట్లు అడిగారు. కానీ ఓట్లు అయ్యాక ఎవరూ కనిపించలేదు. ఫోన్ చేసినా రిసీవ్ చేయడం లేదు. మా బాధలు వినే నాథుడే లేకుండా పోయాడు.

డంపింగ్ యార్డ్ ను వెంటనే కోదాడకు తరలించండి

2. గ్రామస్తుడు రేవెల్ల కృష్ణ

డంపింగ్ యార్డ్ పేరుతో మా ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. 24 గంటలూ పొగ, కంపుతో మా ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి. రాత్రులు నిద్ర కూడా సరిగ్గా పట్టడం లేదు. చిన్నపిల్లలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వృద్ధులు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. పశువులు కూడా గడ్డి తినడం లేదు. ఇది మా గ్రామానికి శాపంగా మారింది. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు పరిహారం, ఉచిత వైద్యం అందించాలి. అధికారులు ఇకనైనా కళ్లు తెరిచి ఈ డంపింగ్ యార్డ్ ను మా గ్రామం నుండి కోదాడకు వెంటనే తరలించాలి. మా డిమాండ్ నెరవేర్చకపోతే రోడ్డెక్కి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం.

మేము మనుషులం కాదా? మా ప్రాణాలు అక్కర్లేదా?

3. గ్రామస్తుడు కరుణాకర్

జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు స్పందించి మా గ్రామంలో ఉన్న కోదాడ డంపింగ్ యార్డ్ సమస్యపై శాశ్వత పరిష్కారం చూపకపోతే ఊరుకోం. కోదాడ–సూర్యాపేట జాతీయ రహదారిపై రాస్తారోకో, జిల్లా కలెక్టరేట్ ముట్టడి వంటి భారీ ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఎన్నికలప్పుడు మాకు ఓట్లు కావాలి కానీ మా ప్రాణాలు అక్కర్లేదా? మేము కూడా మనుషులమే కదా. పన్నులు కడుతున్నాం, ఓట్లు వేస్తున్నాం. మరి మాకు రావాల్సిన హక్కులు ఏవి? అధికారులు, పాలకులు కూడా వెంటనే సమాధానం చెప్పాలి.



గరిడేపల్లి వీరబాబు... గ్రామస్థుడు



బొల్లికొండ కరుణాకర్ గ్రామస్తుడు



రివెళ్ల కృష్ణా గ్రామస్థుడు

# రాములబండ గ్రామ ప్రజలకు ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత శిబిరం

### రాములబండ గ్రామ సర్పంచి చామకూరి శంకర్ గౌడ్

నల్గొండ,ఆగస్టు 11 వుదయం ప్రతినిధి : నల్లగొండ జిల్లా రాములబండ గ్రామంలో నల్గొండ ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు గ్రామ సర్పంచి చామకూరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ గ్రామపంచాయతీ వద్ద ఉచిత ఆరోగ్య శిబిరంలో పాల్గొని ఆరోగ్య చెకప్ లు చేసుకొని రాబోయే రోజులలో ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరిని సూచించారు ఈ ఉచిత శిబిరంలో ప్రతి ఒక్కరు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు యువత అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత శిబిరాన్ని విజయవంతం చేశారు



# జర్నలిస్టు రన్నర్ రాజుకు ఘన సన్మానం

### - పుణే - బారామతి 100 కి.మీ అల్ట్రా రన్ పూర్తి చేయడం సంతోషకరం

### - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగాచారి





వుదయం, సిద్దిపేట ప్రతినిధి : పుణే--బారామతి 100 కిలోమీటర్ల అల్ట్రా రన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన సిద్దిపేట రన్నర్ అసోసియేషన్ అధ్యక్షుడు, జర్నలిస్ట్ నూనిగాని రాజును మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగాచారి రాజును శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగాచారి మాట్లాడుతూ.. సుదీర్ఘ దూర పరుగు పోటీలో 100 కిలోమీటర్ల అల్ట్రా రన్‌ను పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఓ పక్క జర్నలిస్టుగా తన వృత్తి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, మరోపక్క ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. క్రీడారంగంలోనూ తన ప్రతిభను చాటుకుంటున్న నూనిగాని రాజు 100 కిలోమీటర్ల అల్ట్రా రన్‌ను విజయవంతంగా పూర్తి చేసి సిద్దిపేటకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు.

పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో సుదీర్ఘ దూర పరుగు లక్ష్యాన్ని సాధించడం అభినందనీయమని తెలిపారు. యువత క్రీడల వైపు, ముఖ్యంగా ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు అడుగులు వేయడానికి రాజు విజయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. అనంతరం నూనిగాని రాజు మాట్లాడుతూ.. తనను సన్మానించి అభినందించిన సిద్దిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగాచారి, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుగా వృత్తి బాధ్యతలను నిర్వహిస్తూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతో పరుగు సాధనను కొనసాగిస్తున్నానని తెలిపారు. పుణే--బారామతి 100 కిలోమీటర్ల అల్ట్రా రన్‌ను పూర్తి చేయడం తనకు ఎంతో సంతోషాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందన్నారు. యువత ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించి, రోజువారీ జీవితంలో వ్యాయామం, పరుగు వంటి క్రీడా కార్యకలాపాలను భాగం చేసుకోవాలని రాజు సూచించారు. తనను ప్రోత్సహిస్తున్న కుటుంబ సభ్యులు, మిత్రులు, రన్నింగ్ అసోసియేషన్ సభ్యులు, జర్నలిస్టులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతక ముందు పలువురు జర్నలిస్టులు నూనిగాని రాజును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు రఘు, సంజీవ్‌రెడ్డి, మైసారెడ్డి, రాజిరెడ్డి, పాండు, భాస్కర్, యాదగిరి, మల్లారెడ్డి, మజ్జు, పాషా, సత్యనారాయణగౌడ్, భాస్కర్ రెడ్డి, ప్రశాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

